తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శనివారం 22 మార్చి 2025 | పేజీలు-20

## అంగన్వాడి కేంద్రాలలో నూతన బోధనా పద్ధతులు అవలంబించాల్సిన అవసరం ఉంది





### తిరుపతికి దారేటు అంటూ......

# హైవేలో అర్ధరాత్రి కిడ్నాప్!



- గోవా నుంచి వస్తూ దారి ఖర్చులకు లేవని వ్యక్తిని కిడ్నాప్.
- ఆ నలుగురు 4 గంటల్లో అరెస్ట్.
- దాదాపు రూ,75 వేల 425 రూపాయలు కాజేసి... పారిపోతూ మరూరు టోల్ గెట్ వద్ద పోలీసులకు చిక్కిన వైనం.
- సినీ పక్కి లో పోలీసులకు చిక్కిన తెలంగాణ వాసులు.
- గోరంట్ల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు.....నలుగురు వ్యక్తులు అరెస్టు, కారు సీజ్.
- కిడ్నాపర్ల వద్ద నుంచి తప్పించుకొని.... పోలీసులకు సమాచారం ఇచ్చిన బాధితుడు.
- గోరంట్ల మండలం పులగూర్లపల్లి వాసి నంద కుమార్ సురక్షితం.
- సి ఐ బోయ శేఖర్ ఆధ్వర్యంలో కేసు నమోదు.





## జలమే జీవనాధారం జీవకోటికి ప్రాణాధారం

నీరు లేకపోతే జీవమే లేదు,,,,
భగీరథుని తపస్సు ఆకాశగంగ భువికి దిగి వచ్చింది,,,,
అవసరాలకు మించి నీరును నిర్లక్ష్యం చేస్తే మిగిలేది వినాశనమే,,,,
ప్రతి బొట్టును కాపాడాలి భావితరా లకు అందించాలి,,,
ప్రపంచ నీటి దినోత్సవం ప్రోత్సహించాలి,,,

# జలమే జీవనాధారం జీవకోటికి ప్రాణాధారం,,,

**రామాయంపేట మార్చి 21** విశ్వంలో పంచభూతాలలో ప్రధానమైనది నీరు మాత్రమే నీరు లేకుంటే ప్రాణకోటి మనుగడని నే ఉండదని చెప్పడం సత్యం ప్రతి జీవి జీవించడానికి పునరుత్పత్తికి ఆహార నిహారాలకు వనస్పత్తులకు జలమే ఆధారం మనం చూస్తున్న నేటి అనేక గ్రహాలు నీరు నిర్లక్ష్యం చేయడం వల్ల నిర్మాణస్యంగా నిర్జీవంగా మారిపోయాయి అన్న ఉదాహరణలు అంగారకమే కాకుండా అనేక గ్రహాలు కూడా మారిపోయా శాస్త్రజ్ఞులు మనకు అనేక చిత్రాల ద్వారా ఉదాహరణల ద్వారా చూపెట్టడం జరుగుతున్నది భూమిపై నీరు ఏర్పడిన తర్వాతనే జీవం ప్రారంభమైందని దాని ద్వారానే పునరుత్పత్తి వనస్పత్తులు వనజీవులు జలచరాలు మనుషులు జన్మించారన్నది జీవవరణ సిద్ధాంతం మనకు తెలుపుతున్నది ఇప్పుడు భూమండలంపై సప్త సముద్రాలు మంచు కొండలు సమ శీతలన్నీ కొనసాగించడానికి వాటి ఎక్కువ తక్కువలు కాకుండా సమస్తాయిలో ఉండటం వల్లనే నేడు ఈ భూమండలం ఎలాంటి ప్రళయాలు లేకుండా కొనసాగుతున్నది నదులు తమ ప్రయాణాన్ని కొనసాగిస్తూ జీవులకు మానవులకు అరణ్యాలను కొనసాగించడానికి పంటలు పండించుకోవడానికి తద్వారా ఆహార ఉత్పత్తి జీవమునగాడాకు ఉప్పుగారిస్తుంది జలం నేటి మానవుడు జలాన్ని నిర్వీర్యం నిర్లక్ష్యం చేయడం వల్ల కాలుష్యం చేయడం వల్ల ముందు ముందు అంతరాయం ఏర్పడమే కాకుండా హైడ్రోజన్ అంతరించి వర్షాలు కూడా లోపించడం జరుగుతుందని శాస్త్రజ్ఞులు తెలుపుతున్నారు కాపాడుకోవడానికి పరిశుభ్రంగా ఉంచుకోవడానికి నదులలో కాలుష్యాలు ప్లాస్టిక్ రసాయనాలు లేకుండా జల సంరక్షణ కోసం తప్పనిసరిగా ప్రజాసంఘాలు యువజనసంఘాలు సామాజిక ంగా పోరాటం చేయవలసిన అవసరం ఉంది మొక్కలను రక్షించడం కొత్త వనాలను పెంచడం వల్ల వర్షాన్ని కురిపించడం జరుగుతుంది అందుకోసం ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించి అడవులను రక్షించి నీటిని సంరక్షించవలసిన అవసరం ఉందని ఐక్యరాజ్యసమితి తెలుపడం జరుగుతుంది ప్రపంచ జల సంరక్షణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు ప్రతివవలసిన అవసరం ఉంది పురాణాల్లో చెప్పినట్టుగా భగీరథుడు గొప్పతనం చేసి ఆకాశంలో ఉన్న గంగను నేలకు దించి నీళ్లను చేయడమే కాకుండా పవిత్రమైన జలాన్ని మానవజాతికి జీవజాతికి అందించాడని పురాణాలు తెలుపుతున్నాయి లక్షల సంవత్సరాలకు ఉన్న నీటిని కొని వందల సంవత్సరాల నేటి మానవుడు ప్లాస్టిక్ పరిశ్రమల కాలుష్యంతో నాశనానికి పూనుకున్నాడు సముద్రాలు కూడా తమ కార్బన్డయాక్సైడ్ పెరగడం వల్ల ఎత్తు పళ్లాలు పెరిగి దీపదేశాలు మునిగిపోయే ఉపగ్రహాలు ఉన్నాయని తెలుపుతున్నారు కాబట్టి జల దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్కరు నీటిబొట్టును పవిత్రంగా కాపాడుకోవడానికి ముందుకు రావాలని ఎన్ వై కే నెహ్రూ యువ కేంద్రం కేంద్ర క్రీడా యువజనసర్వీసుల శాఖ వారి ద్వారా విద్యార్థులకు యువజన సంఘాలకు అవగాహన కార్యక్రమాలను శనివారం ఏర్పాటు చేయడం జరుగుతుంది రామాయంపేట మండలంలోని దామర చెరువులో ఉన్న పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం ద్వారా నీటి వినియోగం రక్షణ అనే కార్యక్రమానికి చేపడుతున్నట్లు స్థానిక యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ కోఆర్డినేటర్ సత్యనారాయణ

## తిరుపతికి దారేటు అంటూ......

# హైవేలో అర్ధరాత్రి కిడ్నాప్..!!

కారు డ్రైవింగ్ కోసం వెళ్దామని అర్ధరాత్రి పూట  తన సొంత గ్రామం ప్రధాన రహదారి హైవేలో నిలుచుకున్న సమయం లో అటుగా వచ్చిన కారు అక్కడ ఆపి మేము తిరుపతికి వెళ్లాలి దారి చెప్పగలరా అంటూ మాట్లాడుతూ ఆ వ్యక్తిని ఉన్న ఫలంగా కారులోకి లాక్కొని కిడ్నాప్ చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఇలాంటి సంఘటన గోరంట్ల మండలంలోని పులగూర్ల పల్లి గ్రామం వద్ద ఈనెల 19 అర్ధరాత్రి లో చోటు చేసుకున్నట్లు బాధితులు తెలిపారు.

**దారి ఖర్చుల కోసమే కిడ్నాప్ చేశారా...??**

సరదా కోసం గోవాకు వెళ్లి అక్కడ మూడు రోజులు  సరదాగా గడిపి తిరిగి బెంగళూరు మీదుగా తెలంగాణలోని జగిత్యాల జిల్లాకు వెళుతున్న సమయంలో వెంట తెచ్చుకున్న డబ్బులు అయిపోయాయని కార్యకర్తల కోసం కారు డీజిల్ కోసం వెళుతున్న దారి వెంట  కనిపించిన వ్యక్తిని  కిడ్నాప్ చేసామని నిందితులు  పోలీసుల ముందు ఒప్పుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**కిడ్నాప్ జరిగిన తీరు ఇలా ఉంది...**

గోరంట్ల మండలం పుల్లగూర్ల పల్లి గ్రామానికి చెందిన నందకుమార్ తన విధి నిర్వహణలో భాగంగా స్మార్ట్ మీటర్ల చెకింగ్ తో పాటు  కార్లకు డ్రైవర్ గా వెళ్తూ జీవనం సాగించేవాడు. ఇందులో భాగంగా ఈనెల 19న రాత్రి 10.30 గంటల సమయంలో  పెనుగొండ వద్ద గల అనుబంధ సంస్థల వద్ద ఒక యజమానికి కారు డ్రైవర్గా వెళ్లిందుకై తన స్వగ్రామం వద్ద హైవేలో నిలబడి ఉండగా బెంగళూరు ప్రాంతం నుంచి వెళుతున్న కారు నందకుమార్ ను చూసి మేము తిరుపతికి వెళ్లాలి కొంచెం దారి చెప్పగలరా అంటూ మాటలు కలిపి మాట్లాడుతూ ఒక సరిగా కారులోకి లాక్కొని మొహానికి బట్ట కట్టేసి అరిస్తే కత్తితో చంపుతామని బెదిరించి తీసుకెళ్లినట్లు తెలిపారు. అయితే మార్గమధ్యంలోని సోమందేపల్లి మండల కేంద్రానికి కొంత దూరంలోని పాపిరెడ్డిపల్లి చెరువు వద్ద కారు అపి కారులోని నలుగురు వ్యక్తులతో పాటు కిడ్నాప్ గురైన నందకుమార్ ను దింపి రోడ్డు పక్కన కొంత దూరం తీసుకెళ్లి అతను వద్ద ఉన్న బ్యాగు ను లాక్కొని కత్తి చూపించి డబ్బు డిమాండ్ చేశారని తెలిపారు. అయితే తన వద్ద డబ్బులు లేవని చెప్పినప్పటికీ నువ్వు కారు డ్రైవర్ కదా  ఎవరినో యాక్సిడెంట్ చేశానని ఉన్నపలంగా వాలకు డబ్బులు కట్టకపోతే కేసు పెడతారని కుటుంబ సభ్యులను డిమాండ్ చేయాలని నందకుమార్ కు ఒత్తిడి పెంచినట్లు తెలిపారు. దీంతో కిడ్నాప్ కు గురైన నంద మొదటగా తనకు బావ అయిన సుధాకర్ కు ఫోన్ చేయగా రూ,3 వేలు పంపారని అనంతరం తమ్ముడు నాగేంద్రబాబు కు ఫోన్ చేయగా రూ, 10, 450 వేలు ఫోన్ పే చేశాడని అనంతరం పెద్దమ్మ ఆయన లింగమ్మకు ఫోన్ చేయగా రూ, 2 వేలు ఫోన్ పే చేశారని, తన వెంట తెచ్చుకున్న బ్యాగులో ఉన్న 60 వేల నగదును కాజేశారని తెలిపారు. అయితే ముగ్గురు కలిపి పంపిన రూ, 15,450 మొత్తాన్ని కిడ్నాపర్లు ఉన్నపలంగా వాళ్ల సొంత  ఫోన్ పే నెంబర్లకు వేయించుకున్నారని అనంతరం తన జేబులోని రెండు ఏటీఎం కార్డులను లాక్కున్నారని వాటి ద్వారా మరింత డబ్బును డ్రా చేసేందుకై  పెనుగొండలోకి ప్రవేశించారని పోలీస్ స్టేషన్ సమీపం దాకా వచ్చి మరి పటంలోకి ప్రవేశించకుండా అక్కడ నుంచి వెళ్లి తిరిగి హైవే మీదుగా కియా కార్ల పరిశ్రమ సమీపంలోని  అమ్మవారి పల్లి గ్రామం వద్దకు చేరుకొని అక్కడ ఉన్న ఐసిఐసిఐ బ్యాంకు  ఏటీఎం వద్దకు చేరుకున్నట్లు తెలిపారు. అయితే నందకుమార్ నుంచి ఇలాగే వేసుకున్న రెండు ఏటీఎంల ద్వారా డబ్బులు డ్రా చేయడానికి ప్రయత్నిస్తే ఆ రెండు పనిచేయకపోవడంతో మరో మరో నందకుమార్ వారు కొట్టినట్లు తెలిపారు. అయితే సమయంలో ఈ సంఘటన నేను ఎవరికీ చెప్పనని పోలీసులకు ఎట్టి పరిస్థితుల్లో సమాచారం ఇవ్వనని కిడ్నాపర్ల ను నమ్మిస్తూ వాళ్లకున్న బ్యాగును సెల్ ఫోన్ ను చేతికి తీసుకొని మాటల్లో పెట్టి ఒకసారిగా ఏటీఎం వద్ద ఉన్న సెక్యూరిటీ గార్డు వద్దకు నందకుమార్ పరుగులు పెట్టినట్లు తెలిపారు. దీంతో కిడ్నాపర్లు ఒకసారి అక్కడ నుంచి కారులో పరారయ్యారని ఈ సమాచారాన్ని అక్కడున్న సెక్యూరిటీ కార్డుకు చెప్పినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని వెంటనే సమీపంలోని కియా పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని జరిగిన విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దీంతో అక్కడ పోలీసులు రాప్తాడు సమీపంలోని మరూరు టోల్గేట్ సిబ్బందికి పోలీసులు సమాచారం ఇవ్వడంతో  ఒక్క సారిగా అక్కడ సిబ్బంది అలర్ట్ అవుతూ వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో పరారవుతున్న నిందితుల కారు ను రాత్రి దాధాపు 2 గంటల ప్రాంతం లో గుర్తించి వారిని అడ్డగించి వారి ఫోటోలను కియా పోలీసులకు పంపడం జరిగిందని తెలిపారు. ఆ ఫోటోలు చూసి నందకుమార్ నిందితులను గుర్తించడంతో పోలీసులతో కలిపి నందకుమార్ ని మరో టోల్గేట్ వద్దకు తీసుకువచ్చారు. అయితే అప్పటికే రాప్తాడు పోలీసులు అక్కడి చేరుకున్నారు. అనంతరం పట్టుబడ్డ నిందితులను పెనుగొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం వద్ద కు తీసుకొచ్చి విచారణ జరిపి కిడ్నాప్ గురైన వ్యక్తి గోరంట్ల మండల వాసి కాబట్టి గోరంట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని పట్టుకున్న నిందితులను వాళ్ళు వాడిన కారు ను గోరంట్ల పోలీసులకు అప్పగించారు. కిడ్నాప్ ఘటన లో పాల్గొన్న నలుగురు వ్యక్తులతో పాటు వారు వాడిన కారు పోలీసులు స్వాధీనం చేసుకొని సిజ్ చేశారు .దీంతో గోరంట్ల సిఐ బోయ శేఖర్ నందకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సమాచారం. ఈ సంఘటనపై స్థానిక పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

**కేసు నమోదు చేశాం.... సిఐ బోయ శేఖర్.**

కిడ్నాప్ కేసులో పట్టుబడిన  తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాకు చెందిన సంతోష్, శివాజీ, సుదర్శన్, కళ్యాణ్ లను అరెస్టు చేసి  ఒక కారును సీజ్ చేసినట్లు  గోరంట్ల సీఐ బోయ శేఖర్ తెలిపారు.

# పట్టణంలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు









-జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

-మున్సిపల్ అధికారులు మిషన్ భగీరథ సిబ్బందితో కలెక్టర్ సమీక్ష

**సంగారెడ్డి , మార్చి 21 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

సంగారెడ్డి పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా , నిరంతరంగా శుద్ధమైన త్రాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ ఇంజనీర్లు, మున్సిపల్ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు. శుక్రవారం మిషన్ భగీరథ ఇంజనీర్లు , మున్సిపల్ కమిషనర్లతో కలిసి పట్టణం లోని డ్రైవర్స్ కాలనీ లోగల మిషన్ భగీరథ పంప్ హౌస్ వద్ద సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు ముఖ్యంగా వేసవిలో నీటి ఎద్దడి సమస్య ఎదురుకాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవి కాలంలో నీటి అవసరాలకు అనుగుణంగా తగినన్ని వాటర్ ట్యాంకులను సిద్ధం చేయాలని సూచించారు. అంతేకాకుండా, ప్రత్యామ్నాయ నీటి వనరులను ఉపయోగించి పట్టణం , గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సరఫరాను నిరంతరంగా కొనసాగించాలని ,జిల్లా లో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు . పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన నీరు అందించడమే కాకుండా, నీటి వృధాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అమృత జల్ 2.0 పథకం కింద చేపట్టిన పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ క్రమంలో డ్రైవర్స్ కాలనీ లోగల మిషన్ భగీరథ పంప్ హౌస్ పరిశీలించారు. పట్టణ ప్రజలకు ప్రతి రోజు తాగునీరు సరఫరా చేసే విధానాన్ని , రాజంపేట ఫిల్టర్ బెడ్‌ను సందర్శించి వాటర్ క్లీనింగ్ ప్రక్రియ, నీటి నిల్వ వివరాలను అడిగితెలుసుకున్నారు . మిక్సింగ్, క్లోరినేషన్ ప్లాంట్ల నిర్వహణపై సమగ్ర అవగాహన కలిగివుండాలని అన్నారు . సంగారెడ్డి పట్టణంలో సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేకంగా, వేసవి కాలంలో పట్టణ పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నీటి సరఫరాతో పాటు పట్టణంలోని పారిశుధ్య పరిస్థితులను మెరుగుపర్చేందుకు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పనులను వేగంగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ ఈ రఘువీర్ , ఈ ఈ విజయలక్ష్మి , మునిసిపల్ కమిషనర్ ఎస్ సి వి కె చవాన్ , మునిసిపల్ డిప్యూటీ ఇంజనీరింగ్ అధికారి ఇంతియాజ్ అహ్మద్ , పబ్లిక్ హెల్త్ అధికారి కృష్ణ మోహన్ , ఏ ఈ రఘువీర్ , అద్దికారి అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కార్మికులకు సమస్యలు సత్వరమే పరిష్కరించండి లేదా ఎంపీడీవో కార్యాలయం ముట్టడిస్తాం

-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ డిమాండ్

**మార్చి 20, ఫరూక్నగర్ ప్రజా జ్యోతి ( ప్రతినిధి):-**

మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ డిమాండ్ చేశారు శుక్రవారం నాడు ఆయన ఫరూక్నగర్ మండలంలోని బూర్గుల గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కార్మికులు పని ప్రదేశాన్ని సందర్శించారు అనంతరం కార్మికులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మండల ఏపీఓ అరుణకు వినతిపత్రాన్ని అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి కార్మికులకు పనిచేస్తున్న తరుణంలో కాసేపు విరామం తీసుకోవడానికి ఎండ నుంచి ఉపశమనం కలిగించుటకు టెంటు ను ఏర్పాటు చేయాలని ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఇవ్వాలని అదేవిధంగా మంచినీటి సౌకర్యం కల్పించాలని మెడికల్ కిట్టును అందుబాటులోకి తేవాలని. పని దినాలను 100 రోజుల నుంచి 200 రోజులు పని దినాలు కల్పించాలని మరియు కనీస వేతనం 300 నుంచి 800 పెంచి ఇవ్వాలని అదేవిధంగా మెజర్మెంట్ లేకుండా పనిని కల్పించాలని కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి జాబ్ కార్డు ఇచ్చి పని కల్పించాలని ఆయన డిమాండ్. చేశారు. అనంతరం ఏపీఓ అరుణ మాట్లాడుతూ వెంటనే రేపటి నుంచి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మంచినీటి సౌకర్యం కల్పించాలని బూర్గుల గ్రామపంచాయతీ



సెక్రటరీను ఆదేశించారు వెంటనే ఉన్నత అధికారులతో మాట్లాడి మండలం మొత్తం అన్ని గ్రామాల్లో అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు లాలయ్య. పెంటయ్య అంజయ్య. కృష్ణయ్య. యాదమ్మ. అలివేలు. పవన్. యాదయ్య. తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టి శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

-జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ





**కూకట్ పల్లి, మార్చి 21 (ప్రజా జ్యోతి) :**

శేర్లింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి జన్మదిన సందర్భంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే అరకపూడి గాంధీని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ చిట్టి రెడ్డి శ్రీధర్ పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాపిరెడ్డి నగర్ లో కాలనీ నాయకులు, అభిమానుల మధ్య చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా భారీ ఎత్తున కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుని ప్రార్థించారు. కాంగ్రెస్ పార్టీలో రాజకీయంగా ఎన్నో వడదడుగులు ఎదుర్కొంటూ వస్తున్న చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డిని అభినందిస్తూ, మరెన్నో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు. రానున్న కార్పొరేటర్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లకు గెలుపు దిశగా కృషి చేయాలని అన్నారు.

## ఆడబిడ్డలకు వరం... కళ్యాణ లక్ష్మి షాదిముభారక్ పథకం. ఎమ్మార్వో తులసిరామ్




**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయ అవరణములోనీ రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి షాదిముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని తహసీల్దార్ తులసిరాం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు కళ్యాణ లక్ష్మి, షాదిముభారక్ 25 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చెయ్యడం జరిగింది.ప్రభుత్వం ఆడపడుచులకు అండగా ఉంటు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని అనేక మహిళ సంక్షేమ అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు మాన్ కిషన్ సుభేదార్ ,జోగిపేట ఏఎంసీ వైస్ చైర్మన్ సత్యనారాయణ , మండల ఆర్ఐ సాయి శ్రీకాంత్,మండల సీనియర్ నాయకులు మల్లారెడ్డి,మండల మాజీ వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి, సాగర్,పాపయ్య,భక్తుల కిషోర్, ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్,ఏఎంసీ డైరెక్టర్లు సంగమేశ్వర్,రాజేష్ నాయకులు నాగరాజ్, ఆయా గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్ర మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి

**కూకట్ పల్లి, మార్చి 21 (ప్రజా జ్యోతి) :**



కూకట్ పల్లి నియోజకవర్గంలో కెపిహెచ్బి ఏడవ ఫేస్ లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవానికి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ముఖ్య అతిధులకు హాజరై మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో మహిళలను కోటీశ్వరాలను చేసే దిశగా అడుగులు వేస్తున్న రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు వెళు న్నామని అన్నారు. బండి రమేష్ మాట్లాడుతూ ఈ క్యాంటీన్ నిర్వహిస్తున్న యమునా వారి టీం కి అభినందనలు తెలియజేశారు. ఇలాంటివి రాబోయే కాలంలో మరెన్నో ప్రారంభించాలని మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ డి సి సెంట్రల్ కమిటీ సెక్రటరీ కరుణాకర్ నాయుడు, పుష్ప రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే సంజీవరావు, మేకల మైకల్ డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, రేష్మ, సంధ్య, పొన్నం రజిత, జోజమ్మ, బండి సుధా, లక్ష్మీ అరవింద, పొడుగు అప్పారావు, నజీర్, అక్బర్, శివ చౌదరి, రమణ, కూకట్పల్లి క్రిస్టియన్ మైనార్టీ కోఆర్డినేటర్ క్రిస్టోఫర్, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, కృష్ణారెడ్డి, గిరి నాయుడు, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బెషరత్ గా గాదరి కిషోర్ క్షమాపణలు చెప్పాలి

## చిరుమర్తి రాజు



**కూకట్ పల్లి, మార్చి 21 (ప్రజా జ్యోతి) :**

సూర్యాపేట లో జరిగిన బిఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో తుంగతుర్తి మాజీ శాశన సభ్యులు గాదరి కిషోర్ కుమార్ మా ప్రజా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ ఉద్దేశించి నోటికీ వచ్చినట్లు బూతులు మాట్లాడిన కిషోర్ వెంటనే ముఖ్యమంత్రి కి బేశరత్ గా క్షమాపణ చెప్పాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకులు చిరుమర్తి రాజు డిమాండ్ చేసారు. ఇంకా అధికారంలో ఉన్న అహంకారం తో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతున్నారని, తుంగతుర్తి లో నిన్ను బొంద పెట్టిన ఇంకా సిగ్గులేదని హెడ్డవా చేసారు. మీ వల్లనే మీ పార్టీ నీ చిదరించుకున్నారని అని అన్నారు. ఇంకోసారి మా ముఖ్యమంత్రి పైన పిచ్చి మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకోం అని, నాలుక చీరెస్తాం అని హెచ్చరించారు. మీ నాయకులకు మీకు మతిస్థిమితం లేక ఎం మాట్లాడుతున్నారో అర్థం అవ్వటం లేదు అని వెంటనే పిచ్చి ఆసుపత్రి లో చేరాలని కోరారు.

# పదోతరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్









**-ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు**

**-ఈనెల 21 నుండి వచ్చే నెల 2 వవరకు 10వ తరగతి పరీక్షలు**

**-ఎలాంటి అక్రమాలు అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహించాలి**

**సంగారెడ్డి , మార్చ్ 21, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :=**

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంగారెడ్డి పట్టణంలోని రిషి పబ్లిక్ స్కూల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పదవ తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. నేటి నుండి వచ్చేనెల 2 తేదీ వరకు సంగారెడ్డి జిల్లాలో పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. జిల్లాలో 122 పరీక్ష కేంద్రాలు, 22 వేల 423 మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ పరీక్షా కేంద్రంలో నిర్వహణ విద్యార్థులకు కల్పించిన సదుపాయాలు పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి అక్రమాల అవకతవకలకు తావు లేకుండా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాలలో నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడిలకు లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు మరోసారి కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళను నాయకత్వం కోసం శక్తివంతం చేయడమే మా లక్ష్యం

**-శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్ పర్సన్ ఇందుమతి శ్రీరంగం**

**కూకట్ పల్లి, మార్చి 21 (ప్రజా జ్యోతి) :**




మహిళలు రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నప్పుడే నిజమైన సమానత్వం, న్యాయం సాధించబడతాయని, ఇందిరా ఫెలోషిప్ తెలంగాణ కో ఆర్డినేటర్ విజయలక్ష్మి, మల్కాజిగిరి పార్లమెంట్ ఇందిరా ఫెలోషిప్ బూట్ క్యాంపు ఇందిరా ఫెలోషిప్ కన్వీనర్ విజయలక్ష్మి, రమణి రెడ్డి ఆధ్వర్యంలో బేగంపేట్ లోని తాతచారి నగర్ లో నిర్వహించిన జిల్లా స్థాయి బూట్ క్యాంప్ గొప్ప విజయాన్ని సాధించింది. బూట్ క్యాంపు కి ముఖ్య అతిథిగా విచ్చేసిన సనత్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ కోట నీలిమ, శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్ పర్సన్ ఇందుమతి శ్రీరంగం, జాతీయ పరిశోధనా అధిపతి హానికా రేషే ఏఐసీసీ, మేడ్చెల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజానోళ్ళ లక్ష్మి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ హాజరు కావడం ద్వారా ఈ కార్యక్రమం మరింత సుసంపన్నమైంది. ఇందులో ప్రముఖ అతిథి ఆహ్వానితుల నుండి శక్తివంతమైన, ప్రేరణాత్మక ప్రసంగాలు చేసారు. సనత్ నగర్ నియోజకవర్గం ఇంచార్జి కోట నీలీమా తన మాటలతో హాజరైన వారిని ప్రేరేపించారు. శ్రీరంగం ఫౌండేషన్ సహ వ్యవస్థాపకురాలు ఇందు శ్రీరంగం మహిళలను శక్తివంతం చేయడం, మహిళలకు నిజమైన నాయకత్వం అనే తన అద్భుతమైన ప్రయాణాన్ని పంచుకున్నారు. సమాన హక్కులు మరియు యాజమాన్యం అనే ఆలోచన ఆధారంగా మహిళా కేంద్రీకృత రాజకీయాలను బలోపేతం చేయడం, అట్టడుగు స్థాయి మహిళా రాజకీయ నాయకులను సృష్టించడం శక్తి అభియాన్ లక్ష్యం అని అన్నారు. ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి ఈ కార్యక్రమానికి మద్దతు ఇవ్వడంలో ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారు. వారి సమిష్టి కృషి ఈ కార్యక్రమాన్ని పాల్గొన్న వారందరికీ చిరస్మరణీయమైన, ప్రభావవంతమైన అనుభవంగా మార్చింది. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం, మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా మహిళా బ్లాక్ అధ్యక్షురాళ్లు, డివిజన్ మహిళా అద్యక్షులురాళ్లు కృష్ణవేణి, రాధ, రజిత, జోజమ్మ, చంద్రకళ, జ్యోతి, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కమ్యూనిటీ వర్గాల వారితో న్యాయ అవగాహన సదస్సు






-సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్

సంగారెడ్డి , మార్చి 21 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర గారి ఆదేశాల ప్రకారం ఈ రోజు న్యాయ సేవ సదన్ భవనం నందు, సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారి ఆధ్వర్యంలో వివిధ వర్గాల ప్రతినిధులకు న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారు మాట్లాడుతూ కులాలు మతాలు వారీగా వారి వారి కమ్యూనిటీ హాలు నిర్మించుకొని అందులో తగు వివాదాలు పరిష్కరించిన విధంగా పెద్దల వారి సమక్షంలో సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలి తాతనుగుణంగా కేసుల సంఖ్య పెరగకుండా చిన్న చిన్న సమస్యలను వారి వారి వర్గాలు పరిష్కరించుకుంటే కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని వృధా వృధా కాకుండా చూసుకోవాలన్నారు మరియు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు. ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారు, వివిధ వర్గాల సంఘాల ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవం

శేరిలింగంపల్లి,మార్చ్ 21 (ప్రజాజ్యోతి):

ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ప్రపంచ జలదినోత్సవ అవగాహనపై ముద్రించిన గోడ పత్రికను హైదరాబాద్ మహానగర జలమండలి డివిజన్ నెంబర్ 15 జనరల్ మేనేజర్ ఎం. బ్రిజేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. %ొ%. ఐక్యరాజ్యసమితి వారు ప్రతి సంవత్సరం మార్చి 22ను ప్రపంచ జలదినోత్సవంగా ప్రకటించి, దీనిపై వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు. దీని ప్రధాన ఉద్దేశం ప్రకృతి ప్రసాదించిన నీటిని పొదుపుగా వాడుకోవడంతో పాటు, భూగర్భ జలాలు కలుషితం కాకుండా చూడడమే ప్రధాన లక్ష్యంగా ప్రతి సంవత్సరం ఒక నినాదంతో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం నినాదం హిమానదాల సంరక్షణ అని తెలిపారు. రోజురోజుకీ భూతాపం పెరిగిపోతుంది. దీనికి కారణం గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలతో పాటు, చెట్లను విరివిగా నరికి వేయడం, ప్లాస్టిక్ వినియోగం అధికమవడంతో పాటు పకృతి ప్రసాదించిన వనరులను విరివిగా వాడటం వలన, భూగర్భ జలాలు కలుషితం అవడం వల్ల పర్యావరణంలో పెను మార్పులు సంభవించి, మంచు కొండలన్నీ కరిగి సముద్ర జలాల్లో కలవడం, సముద్రమట్టం పెరగడంతో పాటు వరదలు, కరువులు, కొండ చరియలు విరిగిపడడం, దీనితో పర్యావరణ వ్యవస్థలు దెబ్బతింటున్నాయి అని అన్నారు. ప్రపంచ నాగరికత అంతా నదీ తీర పరీవాహక ప్రాంతాలలోనే ఇనుమడించింది అని అన్నారు. భూగోళంలో 97% ఉప్పునీరే. మిగతా మూడు శాతం నదులు, సరస్సులు,మంచు పర్వతాలు, భూగర్భ జలాల ద్వారా నీరు లభిస్తుంది. కేవలం నదులు,సరస్సులు, భూగర్భ జలాల ద్వారా లభించే నీరు మాత్రమే త్రాగునీరు, సాగునీరు మరియు పారిశ్రామిక వినియోగానికి ఉపయోగ పడుతున్నాయి. సకల జీవకోటికి గాలి తర్వాత నీరే ప్రధానమైనది. చెరువుల ద్వారా 0.86 శాతం, నదుల ద్వారా 0.02 శాతం, భూగర్భ జలాల ద్వారా 0.12% మాత్రమే నీరు లభ్యమవుతున్నది. ఒక ప్రక్క జనాభా పెరిగిపోవడం మరియు భూగర్భ జలాలు రోజురోజుకీ అడుగంటడం పారిశ్రామిక అవసరాలు పెరగడంతో ప్రపంచంలో 80 దేశాలు త్రాగునీటి సమస్యతో కొట్టుమిట్టాడుతున్నాయి. మానవుడు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే త్రాగే నీరు, తినే ఆహారం మరియు వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత ప్రధానమైనవి. లోయ ప్రాంతాలలో,అటవీ ప్రాంతాలలో నివసించే ప్రజలు పరిశుభ్రమైన త్రాగునీరు లభించక అనేక వ్యాధులకు గురై సంవత్సరానికి ప్రపంచం మొత్తం మీద 40 లక్షల మంది మృత్యువాత పడుతున్నారు.ముఖ్యంగా చిన్నపిల్లలు అతిసార వ్యాధితో బాధపడుతున్నారు.ఇవి అన్నీ కూడా



అభివృద్ధి చెందుతున్న దేశాలలోనే జరుగుతున్నాయి.మనకు పూర్వం నుంచి మనదేశంలో నీటి విలువ తెలుసు కాబట్టి నీటిని గంగమ్మ అని నదులు,చెరువులను, కాలువలను పూజలు పునస్కారాలతో గౌరవిస్తున్నాం. పరిస్థితులు ఇదేవిధంగా ఉంటే నీరు లేని భూమి మరుభూమికన్నా భయంకరంగా ఉంటుంది. ఇప్పటికే మన గ్రామాల, జిల్లాల మరియు రాష్ట్రాల మధ్య నీటికొరకు ఘర్షణ వాతావరణం ఏర్పడింది. భవిష్యత్తులో నీటికోసం దేశాల మధ్య కూడా యుద్ధాలు జరిగే ప్రమాదాలు పొంచి ఉన్నాయి. మనదేశంలో ప్రతిరోజు ప్రతి వ్యక్తికి పట్టణ ప్రాంతంలో కనీసం 135 లీటర్ల నీరు అవసరం ఉంటుంది. అదే గ్రామీణ ప్రాంతాలలో అయితే 100 లీటర్లు అవసరం ఉంటుంది. అభివృద్ధి చెందిన అమెరికా వంటి దేశాలలో ఒక రోజుకి 500 లీటర్ల నీటిని వినియోగిస్తున్నారు. భవిష్యత్తులో అందరికీ పరిశుభ్రమైన త్రాగునీరు, సాగునీరు, ఇతర పారిశ్రామిక అవసరాలకు సరిపడా నీరు కావాలంటే, నీటికి పొదుపుగా వాడడం, వాడిన నీటిని తిరిగి వ్యవసాయానికి ఉపయోగించుకోవడంతో పాటు,వృర్థాలను భూమిలోకి ఇంకకుండా చేయాలి.అలాగే ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని భూగర్భ జలాలను పెంచుదాం. ఇది ఒక సామాజిక బాధ్యతగా భావించి ప్రతిఒక్కరు,నీటి సంరక్షణతో పాటు, ఇతర రసాయనిక పదార్థాలతో కలుషితం కాకుండా కాపాడుకోవడం వంటి చర్యలు చేపట్టాలి.ఇది కేవలం ప్రభుత్వమే కాకుండా పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు అందరూ కలిసి ఆచరిస్తే పర్యావరణ పరిరక్షణకు తోడ్పడి సకల జనులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా అందరి చేత నీటి సంరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీహరిబాబు, కౌండిన్యశ్రీ, నండూరి వెంకటేశ్వరరాజు, శివరామకృష్ణ, పాలెం శ్రీను, జనార్ధన్, బాలరాజు, సుధాకర్, యూసుఫ్, రామారావు, శివరామిరెడ్డి జలమండలి అధికారులు, నరేందర్ రెడ్డి, శరత్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బొలెరో వాహనం బోల్తా.. మహిళ మృతి

రాయికోడ్ మార్చి 21 (ప్రజా జ్యోతి)



బొలెరో వాహనం బోల్తా పడి మహిళ మృతి చెందిన సంఘటన రాయికోడ్ మండల పరిధిలో జరిగింది. పోలీసుల వివరాలు ప్రకారం.. చౌదర్ పల్లి గ్రామం నుండి రాయికోడ్ మండల హస్నాబాద్ గ్రామానికి వెళ్లి,తిరిగి వస్తుండగా గురువారం సాయంత్రం అందాజ 7:30 సమయంలో సింగీతం గ్రామ శివారులో అదుపుతప్పి బోల్తా పడటంతో చౌదర్ పల్లి గ్రామానికి చెందిన మాణేమ్మ, యశోద, మనీషా, అశ్విత, హారిక కు తీవ్ర గాయాలు కావడంతో అంబులెన్స్ లో జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మాణేమ్మ పరిస్థితి విషమించడంతో చనిపోయినట్లు డాక్టర్ తెలిపారు. బొలెరో డ్రైవర్ రాములు అజాగ్రత్తగా స్పీడ్ గా నడపడం వల్లనే నా భార్య చనిపోయిందని ఆమె భర్త దొడ్డ నారాయణ ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై నారాయణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం

సంగారెడ్డి ,మార్చి 21 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

భారత ప్రభుత్వం కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారు అందించే ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం రెండవ దశ దరఖాస్తు గడువు ఈనెల 31 వరకు అనగా తేదీ:-31-03-2025 వరకు పొడగించారు. ఈ పథకంలో ని ముఖ్యాంశాలు ఈ ఇంటర్న్ షిప్ కి ఎంపికైన విద్యార్థులకు నెలవారి భత్యం 5000 రూపాయలు మరియు ఒకేసారి 6000 మంజూరు చేయబడతాయి 12 నెలల ఇంటర్న్ షిప్ కాలవ్యవధిలో కనీసం 6 నెలలు ఉద్యోగ శిక్షణ ఉంటుంది. ఈ ఇంటర్న్ షిప్ ద్వారా వాస్తవ ప్రపంచ అనుభవాన్ని పొందగలుగుతారు మరియు ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకుంటారు, ఇప్పటికే దాదాపు 3 లక్షలకు పైగా దరఖాస్తులు సమర్పించబడ్డాయి. ఈ ఇంటర్న్ షిప్ పథకానికి కావలసిన అర్హత ప్రమాణాలు: 21 నుండి 24 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వారై ఉండాలి కుటుంబంలో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి ఉండకూడదు 10th,12th, ఐటిఐ పాలిటెక్నిక్ డిప్లమా డిగ్రీ పూర్తయి ఉండాలి . గత సంవత్సర కుటుంబ ఆదాయం ఎన్ని లక్షల లోపు కలిగి ఉండాలి దరఖాస్తు చేయు విధానం:pminternship.mca.gov.in పోర్టల్ సందర్శించి లాగిన్ చేయండి మీ ఆసక్తులు ఆధారంగా వివిధ రంగాలలో అవకాశాలను గరిష్టంగా 5 ఇంటర్న్ షిప్ లను ఎంచుకోండి క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత మీ దరఖాస్తులను సమర్పించండి యువత నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి మరియు వారి భవిష్యత్తును సురక్షితముగా ఉంచుకోవడానికి ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకోండి సహాయం కోసం సంప్రదించండి 1800 116090 టోల్ ఫ్రీ లేదా pminternship.mca.gov.in ని సందర్శించండి ఈ కింద అందించిన లింకుల ద్వారా వీడియోల రూపంలో మీరు పూర్తి దరఖాస్తుల ప్రక్రియను చాలా వివరంగా పొందవచ్చు. 1. ప్రొఫైల్ క్రియేషన్ (ఇంగ్లీష్)– https://www.Youtube.com/watch?vRCRUpp_wivo0M 2. ప్రొఫైల్ క్రియేషన్ హిందీ–https://www. Youtube.com / watch?vRWrCEpQ6BzNU 3. అభ్యర్థి అప్లికేషన్ ఇంగ్లీష్– %https://www.Youtube.com/watch?vRtWRODZVbhoE4. అభ్యర్థి అప్లికేషన్ హిందీ– https://www.youtube.com/watch?vR0VCbbGfEVbA "అందరం కలిసి ప్రచారం చేద్దాం మరియు మన యువత భవిష్యత్తును తీర్చిదిద్దరంలో సహాయం చేద్దాం"10వ తరగతి 12వ తరగతి డిగ్రీ ఐటిఐ పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చు.

## ముదిరాజ్ నాయకులను ముందస్తు అరెస్టు చేసిన మియాపూర్ పోలీసులు



**శేరిలింగంపల్లి,మార్చ్ 21 (ప్రజాజ్యోతి):**
శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ పరిధిలో ముదిరాజ్ నాయకుల ముందస్తు అరెస్ట్ చేశారు. ముదిరాజ్ కులస్తులు అసెంబ్లీ ముట్టడికి బయలు దేరుతారనే ప్రచారంలో భాగంగా అసెంబ్లీ కీ బయలు దేరుతారన్న సమాచారం తో మియాపూర్ డివిజన్ కు చెందిన ముదిరాజ్ నాయకులను మియాపూర్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరిలించిన అనంతరం సొంత పూచికోత్తు పై వదిలేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, గుండె గణేష్ ముదిరాజ్, దయానంద్ ముదిరాజ్, రవి ముదిరాజ్, ప్రభు ముదిరాజ్, పాల్గొన్నారు.

## KPs 21st సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ శ్రీ పి. కృష్ణ ప్రదీప్ జన్మదిన వేడుకలు.



**మార్చ్ 21 (ప్రజాజ్యోతి):**
హైదరాబాద్‌లోని KPs 21st సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ శ్రీ పి. కృష్ణ ప్రదీప్ జన్మదిన వేడుకలు అశోక్ నగర్ ,ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని అకాడమీ క్యాంపస్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ముషీరాబాద్ ఎమ్మెల్యే శ్రీ ముఠా గోపాల్ మరియు ఆయన కుమారుడు ముఠా జయసింహ హాజరై, శ్రీ కృష్ణ ప్రదీప్‌కు సుదీర్ఘ ఆయురారోగ్యాలతో సఫలమైన జీవితం గడపాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను అని ఆయన తెలిపారు . అకాడమీ డైరెక్టర్లు శ్రీ భవాని శంకర్, శ్రీ వరుణ్, మరియు శ్రీ వేణు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో శ్రీ హరికృష్ణ గౌడ్ మరియు ఇతర బోధనా సిబ్బంది, అకాడమీ సభ్యులు కూడా పాల్గొని, సివిల్ సర్వీసెస్ విద్యార్థుల భవిష్యత్ నిర్మాణానికి ఆయన చేస్తున్న అసాధారణమైన కృషికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కన్సల్టెన్సీ ప్లానర్ అండ్ డిజైనర్ సంస్థ తరపున దావతే ఇఫ్తార్ కార్యక్రమం

**మార్చ్ 21 (ప్రజాజ్యోతి):**
ఈరోజు సేవ కన్సల్టెన్సీ ప్లానర్ అండ్ డిజైనర్ సంస్థ తరపున దావతే ఇఫ్తార్ కార్యక్రమానికి షేక్ అమీరుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించి అందరిపై ఆ అల్లా దయ ఉండాలని ప్రార్థించారు



ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎం బి కృష్ణ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని హైదరాబాద్లో గంగా జమున తెహజీబ్ పెపిరి జిల్లాలని కోరెను సయ్యద్ మౌస్ ఇన్. మహమ్మద్ అస్లం ఐజాస్ తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య డీమ్డ్ యూనివర్సిటీతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

-విద్యార్థులను భవితరాలకు అందిచడమే లక్ష్యం
-చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ చైర్మన్ పురుషోత్తంరెడ్డి




**మొయినాబాద్ మార్చి21(ప్రజా జ్యోతి):**
తమ యూనివర్సిటీలో అభ్యసించే విద్యార్థులను సమాజానికి, భావితరాలకు అందించడమే తమ విద్యా సంస్థల లక్ష్యమని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ డాక్టర్ చైర్మన్ పురుషోత్తంరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మొయినాబాద్ మున్సిపాలిటీలోని హిమాయత్ నగర్ లోని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ.. నగర శివారు హిమాయత్ నగర్ లోని యూనివర్సిటీలో అభ్యసించే విద్యార్థులకు సమాజానికి, భావితరాలకు అందించడమే తమ యొక్కల లక్ష్యమన్నారు. భారత ప్రభుత్వ విద్య మంత్రిత్వశాఖ, ఉన్నత విద్య మంత్రిత్వశాఖ వారి పూర్తి అనుమతులతో తమ విశ్వవిద్యాలయాన్ని వరంగల్ నుంచి హైదరాబాద్ లో విస్తరించడం జరిగిందని తెలిపారు. ఇందులో ఎలాంటి సందేహాలు లేదని స్పష్టం చేశారు. నేడు(శనివారం) యూనివర్సిటీలో జరగబోయే స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా డైరెక్టర్ ఆఫ్ ద నేషనల్ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఫార్మా స్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్(ఎన్ఐపీఈఆర్) సూర్యనారాయణ మూర్తి, ఉమ్మడి ఏపీ మాజీ మంత్రి ఏనుగుల పెద్దిరెడ్డి తదితరులు హాజరుకానున్నట్లు కూడా పాల్గొననున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమం లో యూనివర్సిటీ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సాత్వికరెడ్డి, వైస్ చాన్సలర్ శంకర్ లింగం, రిజిస్ట్రార్ రవీందర్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ అధికారి గాదె రాంబాబు తదితరులు ఉన్నారు.

## పలు సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి, మార్చ్ 21 (ప్రజాజ్యోతి):**
శేరిలింగంపల్లి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రూ. 2 కోట్ల 25 లక్షల వ్యయంతో శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన..తారానగర్, బాపునగర్, నెహ్రూనగర్, గోపినగర్, శ్రీ మారుతీ నగర్, సెంట్రల్ పార్క్ ఫేస్-1 కాలనీలలో నూతనంగా చేపట్టే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన గౌరవ శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..శేరిలింగంపల్లి డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, యాదాగౌడ్,రాంచందర్,రాజు, ఆంజనేయులు,గోవింద్ చారీ,గోపాల్ యాదవ్, నారాయణ,బసవయ్య, వార్డ్ మెంబర్ కవిత



గోపాలకృష్ణ, వార్డ్ మెంబర్ రాము,లక్ష్మణ్, సత్యనారాయణ, సుబ్బరెడ్డి,అరుణాచలం,రాజ్ కుమార్, సుధాకర్,పవన్, పద్మారావు,సుధాకర్ రెడ్డి, రవీందర్,రమణయ్య, చారీ,నర్సింహా రెడ్డి, శ్రీనివాస్,అశోక్,నటరాజ్,నర్సింహ,కుటుంబరావు, అలీం,పవన్,దస్తగిర్, తుకారామ్,శశాంక్, ఎజాజ్, నాని, గఫర్, దానయ్య, శ్రీశైలం, సాయి,వెంకటేష్, రియాజ్,రజాక్, ఖాజా,ఎలియాస్,రవి,అబ్దుల్, మహిళా నాయకురాళ్లు తదితర కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు పంబలి ప్రభాస్
- విద్యారంగానికి మొండి చేయి చూపించిన కాంగ్రెస్ సర్కార్
- డివిజన్ కార్యదర్శి న్యాలట అశోక్
- చేవెళ్లలో పిడిఎస్యు నాయకుల ముందస్తు అరెస్ట్



**చేవెళ్ల మార్చి 21(ప్రజా జ్యోతి):**
అరెస్టులతో ఉద్యమాలను ఆపలేదని చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు పంబలి ప్రభాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్య రంగానికి స్వల్ప నిధులు కేటాయింపులు నిరసిస్తూ శుక్రవారం పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపు ఇచ్చిన నేపథ్యంలో చేవెళ్లలోని పి డి ఎస్ యు డివిజన్ ఉపాధ్యక్షుడు ప్రభాస్, డివిజన్ కార్యదర్శి అశోక్ లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ముందస్తు అరెస్టు చేయడాన్ని పిడిఎస్యు నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో తన మేనిఫెస్టోలో విద్యా రంగానికి 15% నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిందని నేడు కేవలం 7.7 శాతం నిధులు మాత్రమే కేటాయించి విద్యా వ్యవస్థని కుంటుపరుస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బడ్జెట్ సవరించి విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేసిన పిడిఎస్యు విద్యార్థి సంఘ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# క్రీడల్లో రాణిస్తే యువతకు ఉజ్వల భవిష్యత్తు





**- చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం**

**- పెద్దోళ్ల పర్మయ్య క్రికెట్ టోర్నమెంట్ విజేతగా ఊరెళ్ళ జట్టు, రన్నరఫ్ గా రామన్నగూడ జట్టు**

**చేవెళ్ల మార్చి 21(ప్రజా జ్యోతి):**

క్రీడల్లో రాణిస్తే యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని బిజెపి నేత చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో కె.వి.ఆర్ గ్రౌండ్లో నెల రోజులుగా జరుగుతున్న పెద్దోళ్ల పర్మయ్య మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ఫైనల్ మ్యాచ్ ప్రారంభంలో జాతీయ గీతాన్ని ఆలాపించి మ్యాచ్ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ లో ఊరెళ్ళ జట్టు టోర్నీ విజేతగా నిలిచింది. రన్నరఫ్ గా రామన్న గూడ జట్టు నిలిచింది. శుక్రవారం మధ్యాహ్నం టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధాన కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం బిజెపి మండల అధ్యక్షుడు అనంత్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, డాక్టర్ వైభవ్ రెడ్డి, ఊరేళ్ళ గ్రామ మాజీ సర్పంచ్ ఊరడి నర్సింలు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం ఊరెళ్ల జట్టుకు పర్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్దోళ్ల దయాకర్ 50,000 నగదు, రన్నరప్ జట్టుకు 25 వేలు ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రత్నం మాట్లాడుతూ... క్రీడల ద్వారా క్రమశిక్షణ, సమయ పాలన, క్రీడాస్ఫూర్తి అలవడుతుందన్నారు. క్రీడల్లో రాణిస్తే యువతకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. క్రీడలు ఆడటం వల్ల శారీరక ధృడత్వంతో సంపూర్ణ ఆరోగ్యం, సమాజంలో గౌరవం ఉంటుందన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. పర్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్దోళ్ల దయాకర్ మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకే పెద్దోళ్ల పర్మయ్య మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించామన్నారు. మొత్తం టోర్నమెంట్లో 44 జట్లు పాల్గొన్నాయని తెలిపారు. క్రీడాకారులకు తన వంతు ప్రోత్సాహం అందజేస్తానన్నారు. ఈ టోర్నమెంట్ ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. టోర్నమెంట్ను నిర్వహించిన పెద్దోళ్ల దయాకర్ ను మాజీ ఎమ్మెల్యే రత్నం అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్, ఇంద్రసేనారెడ్డి, అభిషేక్ రెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు న్యాయం చేయాలి

**-ఎస్సీ, ఎస్టీ కమిషన్ మెంబర్ రాంబాబు నాయక్ కు అజ్మీర రాందాస్ విజ్ఞప్తి**

**హైదరాబాద్, మార్చి 21 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణా పోలీస్ గృహ నిర్మాణ సంస్థలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మెంబర్ రాంబాబు నాయక్ కు విజ్ఞప్తి చేసినట్లు తెలంగాణా రాష్ట్ర పోలీస్ గృహ సంస్థ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఫౌండర్ అజ్మీరా రాందాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రలో రిటైర్డ్ అయిన 70 ఏళ్ల ఆర్.సి కుమార్ గవర్నమెంట్ అప్రూవల్ లేకుండా ఔట్ సోర్సింగ్ పద్ధతిలో రూ.2.50 లక్షల జీతం తీసుకుంటూ గవర్నమెంట్ జీవోకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాడని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే ఆర్.సి కుమార్ పై సమగ్ర విచారణ జరిపించి విధుల్లోంచి తొలగించలన్నారు. అలాగే పోలీస్ గృహ సంస్థలో 30 సం.లు పనిచేస్తున్న రెగ్యులర్ ఎంప్లాయ్ ని ఆర్.సీ కుమార్ పోస్టులో జనరల్ మేనేజర్ ప్రమోషన్ కల్పించాలన్నారు. లేనిపక్షంలో ఎస్సీ ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులపై కక్షగట్టి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఒక డిప్యూటీ ఈఈ ఎలక్ట్రికల్ పోస్ట్ సాంక్షన్ లేకుండా కూడా క్వాలిటీ కంట్రోల్ లోకి వేయడం జరిగిందన్నారు. ఒక ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రెగ్యులర్ ప్రమోషన్ రాకుండా అడ్డ పడుతున్నాడన్నారు. ఒక ఎస్టీ ఈఈ ని సూపరింటెండెంట్ ఇంజినీర్ ప్రమోషన్ రాకుండా అడ్డు పడుతున్నాడని



ఆరోపించారు. ఇతను తప్పుడు డిపిసి అప్రూవ్ చేయించి తన వర్గమైన మహిళ డిఈఈ కి ఈమధ్యనే ప్రమోషన్ కల్పించాడన్నారు. హెడ్ ఆఫీస్లో పనిచేసే ఒక మహిళా ఏఇని డివిజన్ ట్రాన్స్ ఫర్ చేశాడని అన్నారు. ఇతని వర్గమైన మహిళా ఉద్యోగిని హెడ్ ఆఫీసులో ట్రాన్స్ ఫర్ చేయడం జరిగినదన్నారు. గవర్నమెంట్ జీవో ప్రకారం గౌరవ వేతనం రూ.50 వేలు లేదా రూ.35 వేలు ఇవ్వాలి, కానీ తన జీతం రూ.2.50 లక్షలకు పెంచుకున్నాడని ఆరోపించారు. రెండు సం.లు తెలంగాణా పోలీస్ గృహ సంస్థలో పనిచేసే విధంగా తన ఆర్డర్ తనే తీసుకున్నాడన్నారు.

## మల్లంపేట్ లోని టెన్త్ ఎగ్జామ్ సెంటర్ ను పర్యవేక్షించిన సి.ఐ

**మల్లంపేట్,మార్చి21(ప్రజా జ్యోతి):**

దుండిగల్ మున్సిపాలిటీ పరిది లో గల మల్లంపేట్ లో ఉన్న టెన్త్ ఎగ్జామ్ సెంటర్ అయిన జడ్. పి. యచ్.యస్ స్కూల్ ను శుక్రవారం రోజున టెన్త్ ఎగ్జామ్ స్టార్ట్ అయిన సందర్భంగా సి.ఐ. పి.సతీష్ ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సి. ఐ మాట్లాడుతూ.. ఎగ్జామ్ సెంటర్ కు 500 మీటర్ల దూరంలో ఉండాలని,గుంపులుగా ఉండకూడదని, అంతే కాకుండా ఎగ్జామ్ టైం లో జీరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని అన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఎగ్జామ్ సెంటర్ ల వద్ద ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమం లో యస్ ఐ. యం. రామ్మోహన్ రెడ్డి,యం.ఆర్. ఓ.మతీన్, ఆర్. ఐ రవికుమార్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వివాహిత అదృశ్యం



**చేవెళ్ల మార్చి 21(ప్రజా జ్యోతి):**

ఇంటి నుంచి బయటకు వెళ్లిన వివాహిత అదృశ్యమైన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామంలో యంజాల కామిని భర్త యాంజల మహేందర్ వయసు 24 సంవత్సరాలు. 20వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు జాకెట్ కుట్టించుకుని వస్తానని ఇంట్లో చెప్పి తన రెండు సంవత్సరాల కుమారుడిని తీసుకొని బయటకు వెళ్ళిపోయింది. మళ్లీ ఇంటికి తిరిగి రాలేదు. భర్త ఎంత వెతికిన ఆచూకీ లభించలేదు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.ం

# అడవుల సంరక్షణపై చైతన్యం పెంపొందించాలి

**-జాతీయ పర్యావరణ వేత్త ప్రొ.కె.పురుషోత్తం రెడ్డి పిలుపు**




**హైదరాబాద్, మార్చి 21 (ప్రజా జ్యోతి) :**

అడవుల సంరక్షణపై ప్రజల్లో చైతన్యం పెంపొందించాలని జాతీయ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ కె.పురుషోత్తం రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ), వికాస్ భారతి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ కె.రామ్ గోపాల్ రెడ్డి అధ్యక్షత నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో అంతర్జాతీయ అటవీ దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సదస్సులో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. జాతీయ పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలి సలహాదారులు లైన్ డాక్టర్ కోమటిరెడ్డి, టీసీసీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్ర ముఖర్జీలు అడవుల ప్రాముఖ్యతపై వివరించారు. డాక్టర్ ఊహ, టీసీసీ రాష్ట్ర శాఖ కార్యదర్శి హిట్టా ఉదయశ్రీ, కో-ఆర్డినేటర్ జి.నవీన్ కుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అడవుల పరిరక్షణకై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్లకార్డులు చేతపట్టి నినాదాలు చేస్తూ భారీ ర్యాలీని నిర్వహించారు.

# గ్రామాలలో పూర్తిస్థాయిలో పన్నులు వసూలు చేయండి

కేశంపేట మార్చి 21 ( ప్రజా జ్యోతి)



గ్రామాల్లో పూర్తిస్థాయిలో పన్నులు వసూలు చేసే విధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ సూచించారు కేశంపేట మండల పరిధిలోని సంగేమ్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా డిస్టిక్ పంచాయతీ అధికారి గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి టాక్స్ వసూలు మరియు పరిశుద్ధ పనులు నిర్వహణ మంచినీటి సరఫరాలపై ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో డివిజన్ పంచాయతీ అధికారి మల్లారెడ్డి ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి ఎంపీ ఓ కిష్టయ్య పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కొండాపూర్ ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛ్ భారత్

-డాక్టర్ రాగిణి రెడ్డి



శేరిలింగంపల్లి,మార్చి 21 (ప్రజా జ్యోతి):

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ ఏరియా ఆసుపత్రి లో జాతీయ చొరవ స్వచ్ఛ్ భారత్ అభియాన్ అనే కార్యక్రమం ఆసుపత్రులలో పరిశుభ్రత,పచ్చదనాన్ని కాపాడుకునే లక్ష్యంతో డాక్టర్ విజయలక్ష్మి డి సి హెచ్ ఓ కామారెడ్డి తన బృందంతో కలిసి కొండాపూర్ ఆసుపత్రిని సందర్శించారు.సూపరింటెంట్ డాక్టర్ రాగిణి రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు.స్వచ్ఛ భారత్ శుభ్రత, పరిశుభ్రత, పచ్చదనాన్ని కాపాడుకునే లక్ష్యంతోనే ఆసుపత్రిలో స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్నా మని, రోగులకు ఇన్ఫెక్షన్ లను రాకుండా నియంత్రించ వచ్చు అని అన్నారు. డి హెచ్ కొండాపూర్‌లో కాయకల్ప్ అసెస్మెంట్ పూర్తి చేసారు, ఈ కార్యక్రమంలో ఆర్ .ఎం .ఓ., డాక్టర్ చంద్ర కృష్ణ డాక్టర్లు, నర్సులు, ఆయాలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# టిఐఇ హైదరాబాద్ టిఐఈ ఉమెన్ 2025 6వ ఎడిషన్‌ను ప్రారంభించింది

-హైదరాబాద్ ఎంటర్‌ప్రెన్యూరియల్ ఎకోసిస్టమ్‌ను రూపొందించడంలో టై హైదరాబాద్ కీలక పాత్ర పోషించింది: జయేష్ రంజన్

శేరిలింగంపల్లి,మార్చి 21 (ప్రజాజ్యోతి)



టి ఐ ఈ హైదరాబాద్ 6వ ఎడిషన్ టి ఐఇ ఉమెన్ 2025ను శుక్రవారం సాయంత్రం మాదాపూర్ ఐకియా సమీపంలోని పాల్‌టెక్‌లో ప్రారంభించింది.పరిశ్రమ నాయకులు, పెట్టుబడిదారులు మరియు ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తల సమక్షంలో ఇది ప్రారంభించబడింది.ఇది హైదరాబాద్‌లో చాప్టర్ స్థాయిలో నిర్వహించబడే బిజినెస్ పిచ్ పోటీ. మహిళా పారిశ్రామికవేత్తల నుండి దరఖాస్తు ఫారాలు ఆహ్వానించబడుతున్నాయి,దరఖాస్తులు ఇప్పుడు తెరవబడ్డాయి. అర్హత సాధించడానికి, స్టార్టప్‌లు తప్పనిసరిగా కనీసం 33% ఈక్విటీతో మహిళా స్థాపకురాలు లేదా సహ-వ్యవస్థాపకులను కలిగి ఉండాలి, ఆలోచన దశకు మించి ఉండాలి,ఏడు సంవత్సరాల కంటే ఎక్కువ ఉనికి కలిగి ఉండకూడదు. అప్లికేషన్ ఉచితం.జయేష్ రంజన్, తెలంగాణ ప్రభుత్వ ఐటీ ఈ అండ్ సీ అండ్ ఇండస్ట్రీస్ విభాగం స్పెషల్ చీఫ్ సెక్రటరీ, వాట్సాప్‌లో నిర్వాహకులకు షేర్ చేసిన సందేశంలో, "హైదరాబాద్‌లోని ఎంటర్‌ప్రెన్యూరియల్ ఎకోసిస్టమ్‌ను రూపొందించడంలో టై హైదరాబాద్ కీలక పాత్ర పోషించింది, ఇది తెలంగాణ స్టేట్ అవార్డుల ద్వారా బలోపేతం చేయబడింది అన్నారు.వైస్ ప్రెసిడెంట్ మురళి మాట్లాడుతూ,ఆంట్రప్రెన్యూర్‌షిప్‌లో మహిళలను ప్రోత్సహించడం ద్వారా,మేము అపరిమితమైన సామర్థ్యాన్ని వెలికితీస్తాము, విభిన్న పరిష్కారాలను ప్రేరేపిస్తాము మరింత సమగ్రమైన మరియు డైనమిక్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను సృష్టిస్తాము.టిఐఇ ఉమెన్ వెంచర్‌లను ఎలివేట్ చేయడానికి ప్రపంచ గుర్తింపును సాధించడానికి నిర్మాణాత్మక వేదికను అందిస్తుంది.

# ఘనంగా శ్రీ స్వర్ణగిరి కాంచీపురం సిల్క్స్ ప్రారంభం

-సినీనటి హనీ రోజ్



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

వనస్థలిపురం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధి హస్తినాపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ స్వర్ణగిరి కాంచీపురం సిల్క్స్ షోరూమ్ ను శుక్రవారం సినీ నటి హనీ రోజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వినియోగదారులకు నాణ్యత కూడిన వస్త్రాలు అందించి వారి మన్ననలు పొందాలన్నారు. హస్తినాపురంలో షాపు ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులు సాయి, రమేష్ ను అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సాయి, రమేష్ మాట్లాడుతూ.. తమ వద్ద మెన్స్, ఉమెన్స్, కిడ్స్ వేర్ కు సంబంధించి అన్ని రకాల వస్త్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రారంభోత్సవ ఆఫర్ కింద ప్రతి 1000 రూపాయల కొనుగోలు పై ఒక సిల్వర్ కాయిన్, ప్రతి 10,000 రూపాయల కొనుగోలుపై ఒక గోల్డ్ కాయిన్ ఉచితంగా అందజేస్తున్నట్లు, ఈ అవకాశం 5 రోజులపాటు ఉంటుందని, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సాయి, రమేష్ తెలిపారు

# మిస్సమ్మ క్లాత్ షోరూం ఘనంగా ప్రారంభోత్సవం



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

ఎల్బీనగర్ కొత్తపేట లో విక్టోరియా మెట్రో స్టేషన్ దగ్గరలో మిస్సమ్మ మాది కాదు మనది అనే క్యాప్షన్ తో ఏర్పర్చిన క్లాత్ షోరూంను యజమాని దిలీప్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కొత్తపేటలో మిస్సమ్మ క్లాత్ షోరూంను ఏర్పరిచినందుకు చాలా సంతోషకరంగా ఉందన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా ఈ షో రూమ్ ని ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రారంభోత్సవం ఆఫర్ గా 15 వేల రూపాయల విలువ గల చీరలను కొనుగోలు చేసిన వారికి 1500 విలువ గల రెండు చీరలను, 5 గ్రాముల వెండిని ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు దీనితో పాటుగా బ్రాంచీలు ఉన్నాయని తెలంగాణలో 6, ఆంధ్రప్రదేశ్ 3 బ్రాంచ్ లను ఏర్పరచామని ప్రజల సహకారంతో ఇంకొన్ని బ్రాంచీలతో ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మొక్కల పెంపకం పట్ల నిర్లక్ష్యం వహించవద్దు

- ఎంపీడీవో నరేందర్ రెడ్డి

యాచారం, మార్చి 21 (ప్రజాజ్యోతి):



పెద్ద పెద్ద మహా వృక్షాలై అడవులు సంతరించుకునేలా దోహదపడుతున్న మొక్కల పెంపకం పట్ల క్షేత్ర సహాయకులు మరింత శ్రద్ధ వహించాలని ఎంపీడీవో నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నందివనపర్తిలో నర్సరీని సందర్శించి పెరుగుతున్న మొక్కల తీరును నరేందర్ రెడ్డి పరిశీలించారు. ఎండల తాపం రోజు రోజుకి మరింత అధికమవుతుండడంతో మొక్కలు సురక్షితంగా ఉండేందుకై క్రమం తప్పకుండా రోజు మూడు పూటలా నీళ్లు పెట్టాలని తద్వారా మొక్కలు ఏపుగా పెరిగేలా చూడాలని సూచించారు. నర్సరీలో మొక్కల పట్ల నిర్లక్ష్యం వహించ వద్దని ఏ మొక్క ఎండిపోవడానికి వీలు లేదని అన్నారు. వేసవి దృష్ట్యా మొక్కల పెంపకం పట్ల మరింత శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. పాలిథిన్ కవర్లలో మట్టిని నింపే ప్రక్రియను వేగవంతం చేసి విరివిగా మొక్కల పెంపకం చేపట్టాలని సూచించారు.

# పాలకులు మారినా దళితుల బతుకులు మారట్లేదు

-దళితుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలు

-నేడు మెదక్ లో డిహెచ్ పిఎస్  జిల్లా మహాసభ

-సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి రాజిరెడ్డి

మెదక్ (ప్రజాజ్యోతి )

పాలకులు మారినా దళితుల బతుకులు మారట్లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయని సీపీఐ సీనియర్ నాయకులు, జిల్లా మాజీ కార్యదర్శి అకిరెడ్డి రాజిరెడ్డి విమర్శించారు. శుక్రవారం మెదక్ లో అయన విలేకర్లతో మాట్లాడారు. దళిత హక్కుల పోరాట సమితి(డిహెచ్ పిఎస్ ) జిల్లా మూడో మహాసభలు శనివారం మెదక్ లోని టీఎన్జీవో భవన్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్రం వచ్చి 76 ఏండ్లు గడిచిన నేటికీ జిల్లా లో కులవివక్ష, అంటరానితం, రెండుగ్లాసుల పద్ధతి కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు బడ్జెట్ లో వాటాగా కేటాయించాల్సిన నిధులను పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. దళితులు ఆర్థికంగా ఎదుగేందుకు ఇవ్వాల్సిన సబ్సిడీ రుణాలు ఇవ్వడంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు.ప్రయివేట్ రంగంలో దళితులకు రిజర్వేషన్లు కల్పించాలని అయన డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.సామాజిక న్యాయం,కులనిర్మూలన కాగితాలకే పరిమితమైందని అయన వాపోయారు. దళితులను పాలకులు జెండాలు మోసే కూలీలుగా, ఓటు బ్యాంకు గా మాత్రమే వాడుకుంటున్నారని అయన విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ళు, ఇతర సంక్షేమ పథకాల్లో దళితులకు ప్రత్యేకంగా వాటా కేటాయించాలని అయన డిమాండ్ చేశారు.దళితుల హక్కుల పరిరక్షణ కోసం దళిత హక్కుల పోరాట సమితి నిరంతరం ఉద్యమిస్తుందన్నారు.జిల్లా కేంద్రంలో తొలగించిన అంబేద్కర్ విగ్రహాన్ని వెంటనే పునరుద్ధరించాలని అయన డిమాండ్ చేశారు. మెదక్ లో అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం పాలకులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు ముఖ్య అతిథిగా దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యేసు రత్నం అనిల్ కుమార్ లు హాజరవుతున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో దళిత హక్కుల పోరాట సంఘం జిల్లా నాయకులు సంగమేశ్వర్, వినయ్, ఎర్రదాసు, కొండి లక్ష్మణ్, కిషన్ తదితరులు ఉన్నారు.



## 61 వేలకు మార్కెట్ తైబజార్ వేలం



కొల్చారం (ప్రజాజ్యోతి) మార్చి 21

సమాజం న్యూస్ : మండల కేంద్రం కొల్చారం లో ఎంపీడీవో కృష్ణవేణి గ్రామ సెక్రెటరీ అంజయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నాడు కూరగాయల మార్కెట్ కు తై బజార్ వేలం నిర్వహించారు. ఈ వేలం పాటలో గ్రామానికి చెందిన బ్యాగరి నగేష్ 61 వేలకు కూరగాయల మార్కెట్ తై బజారును దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణవేణి, గ్రామ సెక్రెటరీ అంజయ్య, గ్రామ తాజా మాజీ సర్పంచ్ కరెంటు రాజా గౌడ్, మహేశ్వర్ రెడ్డి, సయ్యద్ అక్రమ్, వడ్ల ప్రభాకర్, దేవన్న గారి శేఖర్, కిష్టయ్య,గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మొదటిరోజు ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు.

-ఎంఈఓ యాదగిరి

వెల్దుర్తి (ప్రజా జ్యోతి )మార్చి 21







2024-2025 విద్యా సంవత్సరం 10వ తరగతి వార్షిక పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయని ఎంఈఓ అరికెల యాదగిరి తెలిపారు. వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 257 మంది విద్యార్థులు ఉండగా, ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెంట్ సీతారాం తెలపగా, అలాగే కుకునూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 159 మంది విద్యార్థులు హాజరైనట్లు కుకునూర్ జిల్లా పరిషత్ స్కూల్ సూపరింటెంట్ సాంబయ్య తెలిపారు. పదోతరగతి పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో, కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు.

## బాధితుల కుటుంబాన్ని పరామర్శించిన సుహాసిని రెడ్డి

కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 21



మండల పరిధిలోని వెంకట్రావుపేట్ గ్రామానికి చెందిన తునికి ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్, జిల్లాయువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొంతుల దుర్గయ్య తల్లిదండ్రులు గత కొద్ది రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి శుక్రవారం వారి స్వగృహానికి వెళ్లి దొంతుల దుర్గయ్య కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అదే గ్రామానికి చెందిన రామాంజనేయులు చేతికి గాయం కావడంతో రామాంజనేయులు ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన సయ్యద్ పాషా, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తిమ్మాపూర్ పోచయ్య,వీరా గౌడ్, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ దొంతుల రాజు, కాంగ్రెస్ మండల నాయకులు నజీర్,కిరణ్ గౌడ్,వెంకటేష్,ప్రశాంత్ గౌడ్, వీర గౌడ్, పోచయ్య, గ్రామస్తులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మార్కెట్ డైరెక్టర్లు

ప్రజా జ్యోతి రేగోడ్: మార్చి 21



రేగోడ్ మండల కేంద్రంలోని ఆయా గ్రామాలకు సంబంధించిన 18 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను శుక్రవారం నాడు మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆదేశాల మేరకు లబ్దిదారులకు చెక్కులను వట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీధర్ గుప్త, ఫాజిల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దత్తు రెడ్డి, పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్, రేగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబరావ్, కోఆప్షన్ చోటు మియా, మెదక్ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు పీర్య నాయక్, ఆర్ ఐ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రాత్మక నిర్ణయంపై హర్షం..!

-ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంపై సంతోషం

-కానిస్టేబుల్ యాదగిరి



నందిగామ, మార్చ్ 21(ప్రజాజ్యోతి):

ఎస్సీ వర్గీకరణ ఒక చరిత్రాత్మక నిర్ణయం అని కానిస్టేబుల్ యాదగిరి హర్షం వ్యక్తం చేశారు. ఎంఆర్పీఎస్ షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు పెంటనోళ్ల రవి కుమార్ ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లు ఎస్సీ ఉపకులాల వర్గీకరణ బిల్లు రాజీవ్ వివో వికాసం బిల్లులను అసెంబ్లీ లో అమోఘం వెలపడం సంతోషం అన్నారు.

హయత్ నగర్ శ్లోక స్కూల్ ఇంగ్లీష్ టీచర్ నిర్వాకం

## 8వ తరగతి విద్యార్థినిల పట్ల అసభ్య ప్రవర్తన



అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 21(ప్రజా జ్యోతి)

విద్యార్థినిలకు విద్యాబుద్ధులు నేర్పించి వారిని సన్మార్గంలో నడిపించవలసిన ఓ టీచర్ విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటన హయత్ నగర్ డివిజన్ పరిధి భాగ్యలత కాలనీ లో చోటుచేసుకుంది. విశ్వసనీయ సమాచారం బాధితుల కథనం ప్రకారం హయత్ నగర్ లోని శ్లోక స్కూల్లో పాషా అనే ఇంగ్లీష్ టీచర్ విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించి, ఇదేంటని ప్రశ్నిస్తే తెలుగులో మాట్లాడారు కాబట్టి శిక్షించాను అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు.ఇదే విషయాన్ని సదరు విద్యార్థిని తల్లిదండ్రులకు చెప్పడంతో వెళ్లి తల్లిదండ్రులకు కంప్లైంట్ చేస్తావా అంటూ మరోసారి కొట్టిన ఇంగ్లీష్ టీచర్.తమ పిల్లలను అకారణంగా కొట్టడంతో ఆగ్రహానికి లోనైనా విద్యార్థిని తల్లిదండ్రులు శ్లోక స్కూల్ కు వచ్చి సదరు ఇంగ్లీష్ టీచర్ ను కడిగిపారేశారు.ఈ విషయం విద్యార్థి సంఘాలకు తెలియడంతో బాధితులతో కలిసి శ్లోక స్కూల్ ముందు ఆందోళనకు దిగి శ్లోక స్కూల్ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేసినట్లుగా తెలుస్తోంది.

## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీఓ, సిఐ



**యాచారం, మార్చి 21 (ప్రజాజ్యోతి):**

పరీక్షా కేంద్రాల వద్ద పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో నరేందర్ రెడ్డి, సిఐ నందీశ్వర్ రెడ్డి సూచించారు. శుక్రవారం 10వ తరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులు పరీక్షలు రాస్తున్న పరీక్ష కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఎంపీడీవో నందివనపర్తి, ఎంపీడీవో, సిఐ గున్గల్ పరీక్షా కేంద్రాలను పరిశీలించి డిఓ, చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్ లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాలకు నిర్ణీత వ్యవధి కన్న ముందే విద్యార్థులను తల్లిదండ్రులు తీసుకొచ్చి సహకరించాలని సూచించారు. విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా పరీక్షలు రాయాలని సూచించారు.

## ప్రేమ పెళ్లి పేరుతో మైనర్ బాలిక అపహరణ

- పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి మోసం చేసిన వ్యక్తి
- అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించిన పోలీసులు

**యాచారం, మార్చి 21 (ప్రజాజ్యోతి):**

మాయమాటలతో ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి మైనర్ బాలికను అపహరించకపోయిన ఓ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మొండిగౌరెల్లికి చెందిన సపూర్ సంజయ్ ప్రసాద్ (45) బీహార్ నుండి వలస కార్మికులుగా వచ్చి తన కుటుంబీకులతో శ్రీ సాయి పౌల్ట్రీ ఫామ్ లో పనిచేస్తున్నారు. అయితే ఇటీవల ఓ వ్యక్తి సంజయ్ ప్రసాద్ కూతురు (14) కు ఫోన్ చేయడం వలన తన కూతురు ఇంట్లో నుంచి వెళ్లిపోయిందని సంజయ్ ప్రసాద్ పని నుంచి ఇంటికి తిరిగి వచ్చేసరికి తన కూతురు కనిపించకపోగా ఆమె కోసం అన్నిచోట్ల వెతికినట్లు పేర్కొన్నారు. బీహార్ కు చెందిన సునీల్ కుమార్ (19) గాంధీనగర్, సికింద్రాబాద్ లో నివాసం ఉంటున్నాడని ఈ క్రమంలో ఈ నెల 19న సునీల్ కుమార్.. సంజయ్ ప్రసాద్ కూతురుని ప్రేమిస్తున్నానని మాయమాటలతో మోసపుచ్చి అపహరించుకపోయాడని పేర్కొన్నారు. సంజయ్ ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మైనర్ బాలికను మోసం చేసిన సునీల్ కుమార్ ను వెతికి అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు స్పష్టం చేశారు.

## జిల్లా కలెక్టర్ సార్ మనోహరాబాద్ అధికారులు మొద్దు నిద్ర వీడరా...

- మనోహరాబాద్ హెచ్ పి పెట్రోల్ బంక్ లో అక్రమాలు
- మండలంలో సివిల్ సప్లై అధికారులు అధికారంలో ఉన్నారా లేరా అన్న అంశాలు పలువురులో చర్చనీ అంశంగా మారుతున్నాయి
- మండలంలో పెట్రోల్ బంకులతో మొదలు పెట్టుకుంటే అన్ని అక్రమాలే అధికారులు మాత్రం కొట్లాడి సీట్ కోసం కుస్తీ పడుతున్నారు
- మనోహరాబాద్ లో ఉన్న ఇండస్ట్రీ ప్రాంతాన్ని బేస్ చేసుకుని అధికారులు కుర్చీ కోసం కొట్లాడి తనదైన స్టైల్ లో సంపాదన చేస్తున్నారు -అధికారులపై ఏసీబీ నిఘా పెంచాలని పలువురు కోరుతున్నారు



**మనోహరాబాద్, మార్చ్ 21 ( ప్రజా జ్యోతి )**

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల్ హైదరాబాద్ కూతవీడు దూరంలో ఉండటంతో రెండవ పారిశ్రామిక ప్రాంతం కావటం తోటి రాత్రి పగలు అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఇవన్నీ తెలిసి కూడా అధికారులు నిద్ర మత్తు వినడం లేదు అని పలువురు విమర్శిస్తున్నారు. జిల్లా కలెక్టర్ సార్ మనోహరాబాద్ మండల్ అధికారులపై నిఘా ఎందుకు పెంచడం లేదంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మనోహరాబాద్ అంటే అధికారులు కుస్తీపట్టి కుర్చీ కోసం కొట్లాడి తనదైన శైలిలో కోర్టు నుంచి స్టే తెచ్చుకొని కుర్చీలో కూర్చొని. అందనె కాడికి దోచుకుంటారు. ముఖ్య విషయానికి వస్తే మనోహరాబాద్ హెచ్ పి పెట్రోల్ బంక్ లో అక్రమాలు జరుగుతున్న ఇక సివిల్ సప్లై అధికారులు అటు కొలతల పరిశీలన అధికారులు మహా ప్రసన్నాలతో జీవితాలు కొనసాగిస్తున్నారు. శుక్రవారం, ఆ వ్యక్తి ద్విచక్ర వాహనంపై వచ్చి మనోహరాబాద్ హెచ్ పి పెట్రోల్ బంక్ లో పెట్రోల్ పోయించుకోగా 10-75 కు రీడింగ్ జంప్ కావడంతో ఈ విషయంపై ఆరాదేశాన్ని తీర్చక్ర వాహనం వ్యక్తి ఎవరికీ చెప్పుకుంటావో చెప్పుకో అంటూ పెట్రోల్ బంక్ కార్మికులు బెదిరింపులకు దిగడంతో. అక్కడే ఉన్న ప్రజా జ్యోతి విలేకర్ పెట్రోల్ బంక్ యజమాన్యాన్ని ప్రశ్నించగా. మేము స్థానిక కులం మాకు లోకల్ నాయకుల అండదండలు ఉన్నాయంట ఒక్క విలేకరితో అసభ్యకరంగా మాట్లాడిన యజమాన్యం పెట్రోల్ బంక్ పై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోకపోతే ప్రతి పెట్రోల్ బంక్ నుంచి ముడుపులు అప్పజెప్తున్నమన్న విషయాలు వెలుగులోకి వస్తున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే మనోహరాబాద్ హెచ్ పి పెట్రోల్ బంక్ పై చర్యలు చేపట్టకపోతే మండలంలో పనిచేసే సివిల్ సప్లై ఉన్నంత అధికారులు రోజు నిద్ర మత్తులోనే ఉంటున్నారని పలువురు సందేశాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా మండలంలోని సంబంధిత అధికారులు నిద్రమత్తు వీడి ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తూ ప్రజలతో మమేకమై ఉండాలని పలువురు కోరుతున్నారు. హైదరాబాద్ కోతవీడు దూరంలో ఉన్న మనోహరాబాద్ లో ఇంత జరుగుతున్నా నిత్యం ఇదే రహదారి గుండా వెళ్తున్న జిల్లా కలెక్టర్ కు కనిపించడం లేదా లేక వినిపించడం లేదా అనే అంశాలపై పలువురు చర్చనీయంశంగా చర్చించుకుంటున్నారు. అయ్యా జిల్లా కలెక్టర్ శ్రద్ధ శ్రద్ధ ఉంటే అధికారులపై నిగాపించండి మనోహరాబాద్ లో పనిచేసే అధికారులకు ఆదాయంపై ఉన్న ఆలోచన ప్రజలకు చేసే మేలు పై లేదని పలువురు.

## పర్యావరణ పరిరక్షణ దిశగా పయనిద్దాం

-మైనారిటీ కాంగ్రెస్ యువ నాయకుడు మహమ్మద్ ఫక్రుద్దీన్

**జహీరాబాద్, మార్చ్ 21( ప్రజా జ్యోతి న్యూస్ )**



ఝరాసంగం మండల కేంద్రమైన జీవవైవిద్యంతో పాటు పర్యావరణ పరి రక్షణ దిశగా పయనిద్దామని మైనారిటీ కాంగ్రెస్ యువ నాయకుడు మహమ్మద్ ఫక్రుద్దీన్. గురువారం సాయంత్రం రోజున ప్రపంచ పిచ్చుకల = దినోత్సవాన్ని పురస్కరించుకొని విలేకరులతో మాట్లాడారు. మానవాళి మనుగడకు, అభివృద్ధికి జీవవైవిధ్యం అత్యంత కీలకమని, భూమి మీద మనిషికి జీవించే హక్కు ఎంతుందో పశు పక్షాలకు అంతే ఉందని అన్నారు. అంతరించిపోతున్న పశుపక్షాలను కాపాడుకోవడని ప్రతి వ్యక్తి కృషి చేయాలని అన్నారు. 2 గుప్పడంత ఉండే పిచ్చుకను కాపాడలేక పోతున్నా మని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సెల్ టవర్ వల్ల 2వచ్చే తరంగాలు రేడియేషన్ కాలుష్యం కారణంగా ద్వారా పిచ్చుకల జాతి అంతరించిపోతున్నట్టు ఆయన - ఆందోళన చెందారు. మన అందరం భావితరాల - కోసం జీవవై విద్యాన్ని కాపాడాలని అన్నారు. పక్షు లను కాపాడుదాం ప్రకృతి సమతుల్యత కు పాటు పడతామని ప్రతిజ్ఞ భునారు. పర్యావరణ పరిరక్షణలో జీవ వైవిధ్యంలో పిచ్చికల పాత్ర గొప్పదని, పూర్వకాలం ఉదయం పూట పిచ్చుకలు సందడి ఉండేదని వాటికి ఇంటి



సురుకు వరి గొలుసు మొక్క గింజలు ఏర్పాటు చేసే వారిని ఆయన గుర్తు చేశారు ఎవరి ఇంటి వద్ద వారు పిచ్చుకల గూడు కడితే వాటి సంరక్షణ కోసం కృత్రిమమైన గూడులో నీరు గింజలు ఏర్పాటు చేసేందుకు అందరం కృషి చేద్దామని వారు అన్నారు. వేసవి తాపం నుంచి పశు పక్షాదులను రక్షించుట కొరకు ప్రతి ఒక్కరూ ఆలోచిం చాలని కేవలం పశు పక్షులకు నీరు ధాన్యం గింజలు సమకూర్చడమే కాదని పర్యావరణంలో జరుగుతున్నటు వంటి వాతావరణ మార్పులకు కారణ మైన మానవుడు మళ్లీ పర్యావరణ పరిరక్షణ కొరకు ఆలోచించి ప్రకృతిలో మానవుడు చేస్తున్న వికృతిని ఆపాలని ఆయన పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మనమంతా ఆలోచించాలని ఆయన వేడుకున్నారు. ఇలాంటి మహా పుణ్య కార్యక్రమమైన పర్యావరణ మహెరీద్య మంలో విద్యార్థి, యువత, సమాజం కలిసి రావాలని మైనారిటీ కాంగ్రెస్ యువ నాయకుడు మహమ్మద్ ఫక్రుద్దీన్ కోరారు.

# ఉపాధి కూలీలకు అత్యవసర మెడికల్ కిట్లను ఏర్పాటు చేయాలి,





- పాత సీసీ రోడ్లపై నూతన సిసి రోడ్లు వేసిన దుస్థితి,
- ఉపాధి కూలీలకు బిల్లు వెంటనే విడుదల చేయాలి,
- నిరుపయోగంగా పాత గ్రామపంచాయతీ భవనం మేకల ఆవాసంగా మారిన భవనం,
- గ్రామ కంఠం భూములను కబ్జాకు గురికాకుండా కాపాడాలి,
- ఫారెస్ట్ భూముల్లో సాగు చేసుకుంటున్న నిరుపేదలకు జాయింట్ పట్టాలు ఇవ్వాలి,
- సిపిఎం పార్టీ పోరుబాట పర్యటనలో వెలుగు లోకి వచ్చిన ఘటన,
- వెంటనే ఉన్నతాధికారులు గ్రామాన్ని సందర్శించాలి,
- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మదులపల్లి సుదర్శన్,

ధారూర్ మర్చి 21(ప్రజా జ్యోతి)

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలకు అత్యవసర మెడికల్ కిట్లను ఏర్పాటు చేయాలని గ్రామంలో పాత సీసీ రోడ్లపై నూతన సిసి రోడ్లు వేసిన దుస్థితి ఏర్పడిందని ఉపాధి కూలీలకు బిల్లులు వెంటనే విడుదల చేయాలని నిరుపయోగంగా పాత గ్రామపంచాయతీ భవనం మేకల ఆవాసంగా మారిందని గ్రామ కంఠం భూములను కబ్జాకు గురికాకుండా కాపాడాలని ఫారెస్ట్ భూముల్లో సాగు చేసుకుంటున్న నిరుపేదలకు జాయింట్ పట్టాలు వెంటనే ఇవ్వాలని ఉన్నతాధికారులు గ్రామాన్ని సందర్శించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మదులపల్లి సుదర్శన్ అన్నారు.మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో మండల ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ...నాలుగో వార్డులో మిషన్ పై భగీరథ పైప్ లైన్ లికేజీ వల్ల బీసీ,బుడగ జంగాల ఇండ్ల చుట్టూ మురుగు నీరు చేరి గుంతల మయంగా మారిందని రోడ్ లేని దుస్థితి ఈగలు దోమల మధ్య నిద్ర లేని రాత్రులు గడుపుతున్న పేదలు, మురుగున్నిటికి ఇండ్లు కులెందుకు సిద్ధంగా ఉన్నాయని పాత గ్రామ పంచాయతీ కార్యాలయంలో మేకల కొట్టం,మురుగు నీరు గుంతలు గడ్డి ఉంది.రుద్రారం గ్రాములో పేదల బ్రతుకులు గోరతి గోరం,మురుగునిరు గుంతలు దోమల మధ్యలో పేదల జీవన దుస్థితి ఎన్నిసార్లు చేపిన పంటించుకొని పాలక పాలక పక్షం.సీసీ రోడ్స్ పై మళ్ళీ సీసీరోడ్స్ వేసిన పాలకులు ఉనోడికి ఊడిగం'లేనోడికి మురుగు నీటి గుంటలు దోమలు ఈగలు గ్రామంలో పెండింగ్ ఉపాధి హామీ డబ్బులు వెంటనే ఇవ్వాలని పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు.ఓఆర్ఎస్ పాకెట్స్,టెంటు,నీళ్ళు,పనిముట్లు, మెడికల్ కిట్స్ కలిపించలేని అధికారులు. గ్రాములో సీసీ రోడ్స్ మోరీలు,50 విదిలైట్స్ ఏర్పట్లు వెంటనే ఏర్పాటు చెయ్యాలని వితంతు,వికలాంగుల పెంక్షన్స్ ఇవ్వాలి.ఇల్లు స్థలాలు లేని వారికీ స్థలాలు ఇవ్వాలి ఇండ్లు నిర్మాణానికి ప్రభుత్వం 10లక్షలు ఇవ్వాలి.ప్రభుత్వ పారెస్ట్ భూములలో సాగులో ఉన్నవారికి 40మందికి 80 ఎకరాలు పట్టాలు ఇవ్వాలి.ఫారెస్ట్ రెవెన్యూ అధికారులు జాయింట్ సర్వే చేసి పట్టాలు ఇవ్వాలి.గ్రామా కంఠం భూములు కాడాలి.సీపీఎం మండల నాయకులు పోరుబాట సందర్భంగా గ్రామంలో ఉపాధి పనిప్రదేశంలో పర్యటన,సర్వే చేసి అందరితో ముచటించి,సమస్యలు తెలుసుకొని గ్రామ మండల జిల్లా అధికారులకు ప్రభుత్వానికి తేలియచేసి సమస్యలు పరిస్కారం అయ్యేవరకు పేదల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తాము అని అన్నారు.అందుకు పేదలు, యవకులు కూలీలు సమస్యలపై పోరాటాలకు కదలి రావాలన్నారు.ఈ కర్యక్రమంలో సీపీఎం నాయకులు జోగు లాలయ్య, సీపీఎం గ్రామ కార్యదర్శి ఉలెందర్, శ్రీను,రాజు,బుడగ జంగం దస్తమ్మ, పార్వతమ్మ,గోరెప్ప,పోచయ్య, స్వప్న,నర్సమ్మ,వెంకటయ్య,గొల్ల రవి,రత్నమ్మ,నర్సమ్మ,ఉపాధి కూలీలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించినా వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,

ధారూర్ మర్చి 21(ప్రజా జ్యోతి)





మండల పరిధిలోని కేరెల్లి గ్రామానికి చెందిన కమ్మరి రాములు కుమారుడు నవీన్ చారి (నాని) నిన్న రోడ్డు ప్రమాదంలో మరణించడంతో శుక్రవారం నాడు వారి ఇంటికి వెళ్లి మృత దేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన వికారాబాద్ జిల్లా బి ఆర్ఎస్ పార్టీఅధ్యక్షులు,వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంతోష్ కుమార్,గ్రామ కమిటీ అధ్యక్షులు కొంకలి లాలయ్య, నాయకులు ప్రభాకర్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేసిన ఎస్ఐ బి, అనిత.

ధారూర్ మర్చి 21(ప్రజా జ్యోతి)



శుక్రవారం నాడు ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని కేరెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.పరీక్షల అనంతరం విద్యార్థులకు ధారూర్ ఎస్ఐ బి,అనిత విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అంజద్ హెూంగార్డు ఆనంద్ పాల్గొన్నారు.

# మాజి మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు కలసిన

– జహీరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు





జహీరాబాద్, మార్చ్ 21( ప్రజా జ్యోతి న్యూస్ )

మాజీ మంత్రి సిద్దిపేట శాసన సభ్యులు హరీశ్ రావు పై కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన ఫోన్ ట్యాపింగ్ కేసు అనేది బోగస్ అని నిన్న తెలంగాణ హైకోర్టు తీర్పు ఇవ్వడంతో శుక్రవారం అసెంబ్లీ లోని బిఆర్ఎస్ ఎల్పి కార్యాలయంలో హరీష్ రావు ను, మరియు మాజీ మంత్రి వర్యులు బాల్కొండ శాసన సభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి ని జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మానిక్ రావు తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి హర్షం వ్యక్తం చేసిన జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి , యువ నాయకులు మిథున్ రాజ్ అనంతరం అసెంబ్లీ లోని విజిటర్ గ్యాలరీలో కూర్చొని హరీష్ రావు ప్రసంగాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు.

# ధారూర్ లో పది పరీక్షలు ప్రశాంతం,

ధారూర్ మర్చి 21( ప్రజా జ్యోతి )

మండలంలో పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా కొనసాగాయని మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని కెరెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం విద్యార్థులు 292 మంది పరీక్ష రాయవలసి ఉండగా 291 మంది విద్యార్థులు మొదటి రోజు పరీక్షలకు హాజరైనట్లు ఒక విద్యార్థి పరీక్షలకు హాజరు కాలేదని మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# బషీరాబాద్ మండలంలో పదవతరగతి పరీక్షలో మొదటి రోజు ముగ్గురు విద్యార్థులు ఆబ్సెంట్

బషీరాబాద్ మార్చి21 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలం కేంద్రంలో టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ రెండు సెంటర్ల నిర్వహించడం జరిగింది, ఇట్టి సెంటర్లలో439 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవలసి ఉండగా ముగ్గురు విద్యార్థులు ఆబ్సెంట్ అవడం జరిగింది జడ్పీహెచ్ఎస్ బాయ్స్ స్కూల్ 02. విద్యార్థులు అబ్సెంట్, మోడల్ స్కూల్ ఒక్కవిద్యార్థులు అబ్సెంట్ అయిన్నారు మొత్తం ముగ్గురు విద్యార్థిలు తెలుగు పరీక్ష కు హాజరు కాలేకపోయారు అని మండల విద్యాఅధికారి తెలిపారు.

# ప్రారంభమైన పది పరీక్షలు

**– మండలంలో రెగ్యులర్ 1379, ప్రవేటు 421 మంది విద్యార్థులు పరిక్షలకు హాజరు**



పరిగి, మార్చి 21 (ప్రజాజ్యోతి): పదవ తరగతి పరీక్షలు శుక్రవారం నుండి ప్రారంభమయ్యాయి. పరిగి పట్టణంలో మొత్తం 7 సెంటర్లలో తెలుగు పరీక్ష ప్రశాంతమైన వాతావరణంలో జరిగిందని మండల విద్యాధికారి యం.గోపాల్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. పరిగిలో పట్టణములోని 7 సెంటర్ల లలో పరిగి మండల పరిధి నుండి రెగ్యులర్ 1379 విద్యార్థులలో బాలురు 744, బాలికలు 635 పరీక్షలు రాయగా, ప్రవేటు 421 మంది విద్యార్థులు పరిక్షలు రాశారని తెలిపారు. అదేవిధంగా పరీక్ష సెంటర్లను పర్యవేక్షించి విద్యార్థులకు టాయిలెట్స్, త్రాగునీరు, క్లాస్ రూములలో ఫ్యాన్స్, మంచి వెలుతురులో పరీక్షలు వ్రాయుటకు సిద్దంచేసి పరీక్ష నిర్వహణ జరిగిందని మండల విద్యాధికారి యం.గోపాల్ తెలిపారు.

# పరీక్షలు సజావుగా, సాఫీగా సాగేందుకు చర్యలు



పరిగి, మార్చి 21 (ప్రజాజ్యోతి): పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసు బృందాలచే పరీక్షా కేంద్రాల వద్ద పెట్రోలింగ్ చేపట్టడం, పరీక్షలలో పాల్గొనే విద్యార్థులు, పరీక్షల నిర్వహణ, స్కూల్ల సిబ్బంది మినహా ఎవర్నీ ఆ పరిసర ప్రాంతాల్లోకి రాకుండా చర్యలు చేపట్టారు. పరీక్షా కేంద్రాల్లోకి వెళ్లే విద్యార్థులు ఎలాంటి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. పరీక్షలు సజావుగా, సాఫీగా జరగడానికి జిల్లా యంత్రాంగంతో కలిసి పోలీసు శాఖ తరపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఇదిలా వుండగా జడ్పిహెచ్‌ఎస్ బాలుర నెం. 1 పాఠశాలలోని కొన్ని పరీక్ష గదులలో వెలుతురు లేక అలాగే ఫ్యానులు లేక వేడికి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటూన్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

# గుంతలో పడితే పెను ప్రమాదం

**–రంధ్రం చుట్టూ రెండు రాళ్లే సూచిక బోర్డులు అవుతున్నాయి**

బషీరాబాద్ మార్చి 21 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండలం జీవన్గి టు బషీరాబాద్ మధ్యల కల్వర్టు పెద్ద గుంత పడిపోవడం జరిగింది రాత్రిపూట వెళ్లే వాహనాలు గుంతలో పడిపోతే పెద్ద ప్రమాదం జరగవచ్చు అని ఆ ప్రాంతంలో బస్సులు లారీలు టూవీలర్స్ జీపులు నిత్యం ఎన్నో వాహనాలు తిరుగుతున్నాయి కాబట్టి అట్టి గుంతను మూసివేయాలని లేకుంటే సూచిక బోర్డులని ఏర్పాటు చేయాలని ఆ ప్రాంతంలో తిరిగే వాహనదారులు కోరడం జరిగింది ఆ గుంత చుట్టూ రెండు రాళ్లే సూచిక బోర్డులు అవుతున్నాయి బషీరాబాద్ టు మైల్వార్ వెళ్లే ప్రాంతంలో కూడా అక్కడక్కడ కల్వర్ట్ దగ్గర పెద్ద రంధ్రాలు పడి ఉన్నాయి సూచిక బోర్డు లేక రాత్రిపూట పగులు తిరిగే వాహనాల దారులకు ఇబ్బందిగా ఏర్పడిందని ఆ రంధ్రంను పూడ్చాలని లేకుంటే సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని నిత్యం తిరిగే వాహనదారులు ఆ రంధ్రములు పూడ్చాలని కోరుచున్నారు. ఎటువంటి ప్రమాదం జరగకముందే ఇట్టి విషయంపై ఆర్ అండ్ బి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతవాసులు కోరుచున్నారు.





# నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయి



యాలాల్ మార్చి 21 ప్రజా జ్యోతి జుంటుపల్లి ప్రాజెక్టు నుండి నీళ్లు రాక పంటలు ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. యాలాల మండలం అక్కంపల్లి గ్రామ పరివాహక రైతులు జుంటుపల్లి కాలువపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. జుంటుపల్లి ప్రాజెక్ట్ నుండి నీటిని సరియయిన సమయంలో వదలకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ రైతు వెంకటయ్య మాట్లాడుతూ తన పొలం నీరు లేక ఎండిపోవడానికి సిద్ధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు సుమారు పంట కోసం లక్ష ఖర్చుయిందని పంట చేతి కందితేనే తెచ్చిన అప్పులు తీర్చే పరిస్థితి ఉంటుందని తెలిపారు. నీళ్లు లేక పంట ఎండిపోతే లక్ష రూపాయల వరకు తెచ్చిన అప్పులు తన మీద పడతాయన్నారు. చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక తీవ్రంగా సతమతమవుతున్నామన్నారు. ఇకనైనా జుంటుపల్లి ప్రాజెక్టు నుండి తమ







పొలాలకు వచ్చే కాలువలోకి నీటిని వదిలి తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కాలువలను తామే దగ్గరుండి బాగు చేసుకున్న నీటిని వదలకపోవడంతో తమ కష్టమంతా వృధా అయిందన్నారు. మాజీ ఉపసర్పంచ్ అశోక్ మాట్లాడుతూ జింటుపల్లి ప్రాజెక్టు నుండి గత సంవత్సరం కూడా నీటిని మొదట అధికంగా విడుదల చేసి తరువాత కాలంలో నీటిని విడుదల చేయకపోవడంతో చాలా పంటలు ఎండిపోయాయన్నారు. ఇప్పుడు కూడా పంటలు ఎండిపోయే స్థితికి కారణమైన వారిని ప్రభుత్వం శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. నీటిని ఇప్పటికైనా వదిలి తమ పంటలను కాపాడని కోరుకుంటున్నామన్నారు.

# ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్న పోలీసులు

**-రెండు ట్రాక్టర్ల డ్రైవర్ల పై కేసు నమోదు**

**-వెల్లడించిన ఎస్సై విఠల్ రెడ్డి**

తాండూర్ మార్చి 21ప్రజా జ్యోతి :- తాండూర్ మండలం వీర్శెట్టిపల్లి గ్రామ శివారులోని కాగ్న నదిలో నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను కరన్ కోట్ పోలీస్ లు పట్టుకున్నారు. ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా అర్ధరాత్రి వేళ ఇసుక తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లి పరిశీలించగా ట్రాక్టర్ నెంబర్ టిఎస్ 34 కే 5892 గల ట్రాక్టర్ ను డ్రైవర్ ఫిరోజ్ తండ్రి అఫ్జల్ అగనూర్ గ్రామానికి చెందిన వ్యక్తి ఇసుక నింపుకొని వస్తుండగా పోలీస్ లు ఇసుక ట్రాక్టర్ తో పాటు మరొక ట్రాక్టర్ డ్రైవర్ అగ్గనూరు గ్రామానికి చెందిన కురువ శేఖర్ తండ్రి బసప్ప అనే వ్యక్తి తన ట్రాక్టర్ నెంబర్ ఏపీ 28 వై 9114 గల దానిలో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా గుర్తించామని కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి చెప్పారు. అట్టి రెండు ఇసుక ట్రాక్టర్లను (పంచుల) సాక్షుల సమక్షంలో స్వాధీన పరుచుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి రెండు ఇసుక ట్రాక్టర్ల పై కేసు నమోదు చేయనైనదని వెల్లడించారు. అదేవిధంగా అక్రమంగా ఎవరైనా ఇసుకను తరలిస్తే ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేయడంతో పాటు అట్టి వ్యక్తుల పైన కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు.



# ఏఆర్టి సెంటర్ లో అందుబాటులోకి నూతన డ్రగ్ ఔషధం





**-రోగులకు మరిన్ని ఔషధాలు అందుబాటులోకి**

**-డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్**

**తాండూర్ మార్చి 21 ప్రజా జ్యోతి :-**

వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని ఏఆర్ టి సెంటర్లో ప్రభుత్వం నూతన ఔషధం.6 హెచ్ పి (600యంజి ) ఔషధాలు ( మందు గోళీలు) అందుబా టులోకి వచ్చాయని జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్ గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాధిగ్రస్తులతో పాటు టీబీ వ్యాధి సోకకుండా గతంలో ఆరు నెలల పాటు మందులు వాడాల్సి ఉండేదని చెప్పారు.ప్రసూతం ఈ యొక్క డ్రగ్ 6హెచ్ (600యంజి ) మందులు 28 రోజులకే తగ్గిపోయే విధంగా ఈ ఔషధాలు పని చేస్తాయన్నారు. అదేవిదంగా టీబి సోకకుండా 6హెచ్ పి ఈ ఔషాదలు పని చేస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సమీవుల్లా, ఫార్మసిస్ట్ రమేష్, రవికుమార్ ,స్టాఫ్ నర్స్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రేపటి నుండి ప్రారంభం కానున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ ల దృష్ట్యా శ్రీ జి వెంకటట్ సీఐ మోమిన్పేట్,

**మోమిన్ పేట్ మార్చి 21 (ప్రజా జ్యోతి)**

మోమిన్ పెట్, మర్పల్లి, నవాబ్ పెట్ మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా రేపటి నుండి ప్రారంభం అవనున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లని కొంతమంది వ్యక్తులు ఆసరాగా చేసుకుని అక్రమంగా బెట్టింగ్ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఇట్టి విషయంపై మోమిన్ పెట్ సీఐ జి వెంకట్ గారు ప్రత్యేక దృష్టి సారించి మోమిన్ పెట్, మర్పల్లి, నవాబ్ పెట్ మండల పరిధిలో సాధారణ దుస్తులు లో ఉన్న పోలీస్ వారిచే స్పెషల్ టీంలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రికెట్ బెట్టింగ్ కు అలవాటు పడి ఎంతోమంది తమ కుటుంబాన్ని రోడ్డున పడేలా చేస్తున్నారని బెట్టింగ్ పాల్పడే వారిని మరియు బెట్టింగ్ నిర్వహించే వారిని టెక్నికల్ మరియు స్పెషల్ టీం లా సహకారంతో గుర్తించి ఇట్టి వ్యక్తులపైన కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది. అదేవిధంగా కొంతమంది ప్రభుత్వం నిషేధించిన బెట్టింగ్ యాప్లని వినియోగిస్తున్నారని మరియు ఆన్లైన్ లో బెట్టింగ్ యాప్ ల ద్వారా బెట్టింగ్ కి పాల్పడుతున్నారని ఇటీవల ఇట్టి బెట్టింగ్ యాప్ లని ప్రమోట్ చేసిన వారిపై కేసుల నమోదు అయినాయని, అదేవిధంగా ఇట్టి బెట్టింగ్ యాప్ ల ద్వారా బెట్టింగ్ కి పాల్పడే వారి పైన కూడా కేసులు నమోదు అవుతాయని చెప్పడం జరిగింది. ఇట్టి బెట్టింగ్ కి పాల్పడే వారి యొక్క వివరాలు తెలిసినట్టయితే 100 నెంబర్ కి గాని ,సి ఐ మోమిన్ పేట్ 8712670036 నెంబర్ కి గాని ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు. మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడును.





# వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు కల్పించి చదువుకునే వాతావరణం కల్పించాం




**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 21(ప్రజా జ్యోతి):**

జిల్లాలో ఉండే అన్ని వసతి గృహాలలో మౌళిక సదుపాయాలు కలిపించి మంచి వాతావరణములో విద్యార్థులు చదువుకునే ఆవకాశం కలిపించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయం నుండి అన్ని వసతి గృహాల వార్డెన్ లతో జూమ్ సమావేశం నిర్వహించారు.. కల్లెక్ట్రేట్ కార్యాలయ వి సి హాలు నందు ఎస్సి, బిసి, గిరిజన సంక్షేమ అధికారులు పాల్గొన్నారు. వసతి గృహాల వార్డెన్లతో అయన మాట్లాడుతూ జిల్లాలో ఉండే అన్ని వసతి గృహాలకు ఇప్పటికే మంజూరు చేసిన నిదులతో వసతి గృహాలలో రిపిర్ పనులు పూర్తి చేశామన్నారు. పనులకు సంబంధించిన ప్రతి హాస్టల్ లో రూఫ్ లీకేజీ, టాయ్ లెట్స్ , రన్నింగ్ వాటర్, కిటికీలు, తలుపులు, త్రాగునీటికి ఆర్ ఓ ప్లాంట్స్ అన్ని మౌలిక సదుపాయాల ఏర్పాట్ల పై మండలం వారిగా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని వసతి గృహాలకు కలర్ ఇవ్వడం జరిగింది... పెయింటింగ్ పూర్తి చేశారా, ఎక్కడైనా ఏమైనా సమస్యలున్నాయా హాస్టల్ వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకనూ ఏ హాస్టల్ లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, ఎన్ని రూములు ఉన్నాయి , ఏ ఏ పనులు ఇంకా పెండింగ్ ఉన్నవి, చేసిన పనులే కాకుండా ఇంకా మిగిలిపోయిన పనులను పూర్తి చేయాలనీ ఆదేశించారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలి, పిల్లలు, వారి తల్లి తండ్రులు ఏమంటున్నారు అని వివరాలు అడుగగా... హాస్టల్ లు అన్ని కలర్ వేసి నందున చాలా బాగా కనిపిస్తున్నాయి, పిల్లలు అందరు చాలా సంతోషంగా ఉన్నారని వార్డెన్ లు తెలిపారు.. వెల్ఫేర్ అధికారులందరు హాస్టల్ లను సందర్శించాలని తెలిపారు. జూమ్ మీటింగ్ లో వి సి హాలు నుండి అదనపు కలెక్టర్ (స్తానిక సమస్తలు ) సుదీర్, డి ఆర్ డి ఏ శ్రీనివాస్, సాంఘీక సంక్షేమ అభివృద్ధి అధికారి మల్లేశం, బి సి సంక్షేమ అధికారి ఉపేందర్, గిరిజన సంక్షేమ అధికారి కమలాకర్ రెడ్డి, ,ఎస్సి, బి, సి, గిరిజన వసతి గృహాల వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.




# పదవ తరగతి విద్యార్థులను ప్రోత్సహించడానికి నగదు బహుమతి

**-ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ ఎన్ రెడ్డి**



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 22(ప్రజా జ్యోతి):**

పదవ తరగతి విద్యార్థులను ప్రోత్సహించడానికి అత్యధిక సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందిస్తున్నామని ట్రస్మారాష్ట్ర అధ్యక్షుడు ఎస్ ఎన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎస్ ఎన్ రెడ్డి విజ్ఞాన సరోవర ప్రచురణ అధినేత , కొండా లక్ష్మారెడ్డి తో కలిసి వికారాబాద్ లోని శ్రీ వివేకవాణి విద్యాలయానికి విచ్చేశారు. గత సంవత్సరం పదవ తరగతి లోమంచి ప్రతిభ కనబరిచి పదికి పది పాయింట్లు జిపిఏ సాధించిన విద్యార్థులకు ప్రతి విద్యార్థికి వెయ్యి రూపాయల చొప్పున మొత్తం వికారాబాద్ జిల్లాలో 38 మంది విద్యార్థులకు 38 000 నగదు బహుమతి గా ఇచ్చారు. విద్యార్థులను ప్రోత్సహించడానికి ఈ డబ్బును ఇస్తున్నట్లు కొండా లక్ష్మారెడ్డి తెలిపారు. రాష్ట్రంలో తొలిసారిగా వికారాబాద్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రతి సంవత్సరం కూడా విద్యార్థులను ప్రోత్సహించడానికి తమ సంస్థ ద్వారా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోర్ కమిటీ మెంబర్ ఎం. నాగయ్య జాయింట్ సెక్రటరీ బసవరాజ్ రాష్ట్ర సలహాదారు ముజూర్ రెహమాన్ జిల్లా అధ్యక్షుడు ఎన్ వెంకట్రెడ్డి, జిల్లా కోశాధికారి వి. ప్రకాష్ నీజకవర్గ అధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి ప్రవీణ్ కుమార్ వివిధ పాఠశాలల కరస్పాండెంట్స్ పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

**-ప్రభుత్వం ద్వారా నెలకు 18 వేతనం చెల్లించాలి**

**-సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్**



**తాండూర్ మార్చి 21 ప్రజా జ్యోతి:-**

ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తాండూర్ పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే. శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలు అమలు చేసి కనీస వేతనంగా రూ 18 వేల రూపాయలు ప్రభుత్వం ద్వారా చెల్లించే ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఆశ వర్కర్లందరికీ కూడా ఉద్యోగ భద్రత ఈ ఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. అదేవిధంగా ఆశ వర్కర్ల పై యాలాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వైద్యుల వేధింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలోనే ప్రభుత్వము ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీల అమలుకు చర్యలు చేపట్టాలనే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిరసన ధర్నా చేపట్టేమని చెప్పారు. అంతేకాకుండా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆశ వర్కర్ల సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో తాండూర్ పట్టణ ఆశ వర్కర్ల ప్రతినిధులు రేణుక, అనిత, అరుణ, యాదమ్మ, హేమలత తదితరులు ఉన్నారు.

## మోమిన్ పేట్ మండల మైనారిటీ సోదరులకు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు

మోమిన్ పేట్ మార్చి 21( ప్రజా జ్యోతి)



ప్రతి ఒక్కరు ఈరోజుఅనగా తేదీ:22.03.2025 నాడు సాయంత్రం మోమిన్ పెట్ మండల కేంద్రం లోని సూపర్ డీలక్స్ ఫంక్షన్ హాల్ లో గౌరవ నీయులు తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ మైనారిటీ సోదరులకు ఇఫ్తార్ విందును ఇవ్వనున్నారు ఈ కార్యక్రమానికి ప్రసాద్ కుమార్ సార్ కూతురుహాజరు కానున్నారు కాబట్టి మోమిన్ పెట్ మండలంలోని అన్ని గ్రామాల మైనార్టీ సోదరులు మరియు మోమిన్ పేట్ మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు , వివిధ సంఘాల నాయకులు , కార్యకర్తలు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయగలరని మనవి చేయుచున్నాను . మోమిన్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీ శంకర్ యాదవ్

## కోడంగల్ లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలి

కొడంగల్ మార్చి 21 ప్రజా జ్యోతి న్యూస్ :

కోడంగల్ లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చెయ్యాలని హైకోర్టు రిజిస్ట్రర్, పోర్టు పోలియో జడ్జి లకు కోడంగల్ బార్ అసోసియేషన్ సభ్యులు కోరారు. హైకోర్టు రిజిస్టర్ కు బార్ అసోసియేషన్ సభ్యులు మెమోరండం అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వికారాబాద్ లో ఉండడంతో కోడంగల్ న్యాయవాదులు, కక్షిదారులు ఇబ్బంది పడుతున్నారన్నారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టుకు సంబంధించిన కేసులకు కోడంగల్ నుంచి వికారాబాద్ కు వెళ్లాల్సి వస్తున్నది. కోడంగల్ కు సీనియర్ సివిల్ జడ్జి కోర్టును మంజూరు చేయాలని కొడంగల్ బార్ అసోసియేషన్ సభ్యులు కోరినట్లు తెలిపారు.

## అంగన్ వాడి, ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి




అడ్డాకుల. మార్చి 21 (ప్రజా జ్యోతి)

అంగన్ వాడి, ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం అడ్డాకుల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిణి ఆయేషాకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు, మాట్లాడుతూ వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్, ఇన్సూరెన్స్, విఆర్ఎస్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, హైమావతి, శశికళ, పద్మ, లక్ష్మి, శ్యామల, ప్రవళిక, మంజుల, కృష్ణవేణి, రాధ, జ్యోతి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# భార్యను హత్య చేసిన భర్త అరెస్ట్:డీఎస్పీ నల్లపు లింగయ్య.

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి21:



నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్యానాయక్ తండాలో భార్యను హత్య చేసిన నిందితుడు భర్తను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పి నల్లపు లింగయ్య శుక్రవారం మధ్యాహ్నం పత్రిక సమావేశం ఏర్పాటు చేసి నిందితుడి వివరాలు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ... నారాయణపేట మండల, పరిధిలోని రెడ్య నాయక్ తాండలో నిన్న (తేది:20.03.2025) నాడు జరిగిన హత్యకు సంబంధించిన నిందితుడు వినోద్ నాయక్ తండ్రి శంకర్ నాయక్ వయస్సు 20 సం.లు నిందితుడి మేనమామ కూతురు అయిన శారు రాథోడ్ డి/ఓ లోక్య నాయక్ వయస్సు 20 సం.లు మిదితండకు చెందిన అమ్మాయితో దాదాపు రెండు నెలల క్రితం (21.01.2025) నాడు పెద్దలు వివాహం చేశారు, కానీ నిందితుడికి శారు రాథోడ్ తో పెళ్లి ఇష్టం లేదు. తన తల్లి యొక్క అన్న కూతురు కనుక వద్దు అని ఎదురు చెప్పకుండా పెళ్లి చేసుకున్నాడు. అప్పడి నుండి ఇద్దరు దూరంగానే ఉంటున్నారు. కాని నిందితుడికి వేరే అమ్మయిని పెళ్లి చేసుకోవాలని ఆలోచన మనసులో బలంగా ఉండెను. ఎలాగైనా శారు రాథోడ్ ని అడ్డు తొలగించుకోని వేరే అమ్మయిని పెళ్లి చేసుకోవాలని తేదీ:19.03.2025 నాడు రాత్రి అందాజ 0800 గంటల సమయంలో నిందితుడు తన భార్య శారురాథోడ్ తో ఎలాంటి కారణం లేకుండా గొడవ పెట్టుకొని, ఆమెను కొట్టినాడు.తర్వాత నిందుతుని తల్లిదండ్రులు వచ్చి ఎందుకు గొడవ పెట్టుకొని కొడ్తున్నావు అని అడుగాగ, నిందితుడు ఇంట్లో నుంచి బయటకి వెళ్ళిపోయాడు. తర్వాత అదే రోజు రాత్రి 1000 గం.. సమయంలో నిందుతుడు తిరిగి ఇంటికి వచ్చి, ఎలాగైనా తన భార్యను చంపాలనే ఉద్దేశ్యంతో తన భార్యతో మళ్ళి గొడవ పెట్టుకొని,ముందే వేసుకొన్న పథకం ప్రకారం ఆమె గొంతును తన రెండు చేతులతో గట్టిగ నొక్కగా ఊరిపి ఆడక కొద్ది సేపు తర్వాత ఆమె చనిపోయింది. ఇట్టి నేరం తన మిధకు రాకుండా ఆమె చనిపోయిన తరవాత చిరెతో పూరివేసుకోన్నట్లు నమ్మించడానికి మరియు ఏదో పురుగుల మందు తాగి మరణించింది అని నమ్మించడానికి ప్రయత్నం చేసినాడు కానీ అది కుదరక పోవడం తో అక్కడినుండి పారిపోయాడు నిందితుడు ఈరోజు నారాయణపేట పట్టణంలో బారంబవి దగ్గర ఉండగా అతని అదుపులోకి తీసుకొని మృతురాలిని చంపడానికి ఉపయోగించిన చీర ను స్వాధీనం చేసుకోనీ నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పి లింగయ్య తెలిపారు. ఈ కేసు ఇన్వెస్టిగేషన్ ఇన్చార్జ్ ఆఫీసర్ మరికల్ సీఐ రాజేందర్ రెడ్డినీ, టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లునీ, పోలీస్ సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

# ఆపరేటర్ నిర్లక్ష్యంతో విద్యుత్ షాక్ తో యువకుడు మృతి



-మక్తల్ సబ్ స్టేషన్ ముందు కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆందోళన







మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 21 (ప్రజా జ్యోతి):

విద్యుత్ మరమ్మతు పనులు నిర్వహిస్తుండగా ఆకస్మాత్తుగా వైర్లలో విద్యుత్ సరఫరా కావడంతో రోజువారి కూలిగా పనిచేస్తున్న యువకుడు విద్యుత్ షాకుతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శుక్రవారం ఉదయం కర్ని గ్రామ శివారులో చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మక్తల్ మండలం చందాపూర్ గ్రామానికి చెందిన మహేష్ అనే యువకుడు కర్ని గ్రామ శివారులో విద్యుత్ మరమత్తులు చేస్తుండగా విద్యుత్ ఘాతుకానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మహేష్ అనే యువకుడు విద్యుత్ శాఖలో రోజువారీ కూలీగా పనిచేసేవాడు రోజు మాదిరిగానే ఎల్సి తీసుకొని విద్యుత్ వైర్ల మరమ్మత్తు పనులు చేస్తుండగా ఆకస్మాత్తుగా కరెంట్ సరఫరా కావడంతో అక్కడికక్కడే మృతి చెందగా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో మహేష్ మృతి చెందాడని ఆరోపిస్తూ మృతుని కుటుంబానికి న్యాయం జరగాలని మక్తల్ సబ్ స్టేషన్ లో విద్యుత్ పూర్తిగా నిలిపివేసి కుటుంబసభ్యులు,తోటి కార్మికులు చందాపూర్ గ్రామ ప్రజలు సబ్ స్టేషన్ ఆవరణలో ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు మక్తల్ సబ్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. అయితే విద్యుత్ శాఖలో రోజువారి కూలిగా పనిచేస్తున్న మహేష్ అనే కార్మికుడు ఉదయం 10 గంటలకు విద్యుత్ షాక్ తో మృతి చెందితే గంటలు గడుస్తున్నా కూడా విద్యుత్ శాఖ అధికారుల్లో ఎలాంటి చలనం లేకపోవడంతో మృతిని కుటుంబసభ్యులు తోటి కార్మికులు గ్రామస్తులు మక్తల్ 132/33 కెవి విద్యుత్ ఉపకేంద్రం వద్ద 167 జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. ఎల్సి తీసుకొని విద్యుత్ మరమ్మత్తు పనులు చేస్తున్న సమయంలో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కర్ని సబ్ స్టేషన్ ఆపరేటర్ ఎల్సి రిటర్న్ చేయడంతో మహేష్ విద్యుత్ షాక్ గురై మృతి చెందాడని దీనికి విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమే కారణంగా కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కుటుంబ సభ్యుల ధర్నాతో కదిలిన విద్యుత్ అధికారులు కుటుంబ సభ్యులు గ్రామస్తులు మహేష్ మృతదేహంతో ధర్నా చేపట్టడంతో కదిలిన విద్యుత్ శాఖ అధికారులు డి.ఈ నరసింగ్ రావు, ఎడి జగన్, ఏఈ రామక్రిష్ణతో పాటు పలువురు అధికారులు మక్తల్ సబ్ స్టేషన్ వద్ద చేరుకొని మృతుని కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలకు సర్ది చెప్పి గ్రామ పెద్దల సమక్షంలో మృతుని కుటుంబసభ్యులను ఆర్థికంగా ఆదుకుంటామని, ఆపరేటర్ పై చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇవ్వడంతో ఆందోళన సద్దుమణిగింది.

# కస్టమర్ ఫిర్యాదు. అధికారులు తనిఖీలు



**-సంఘటన జరిగినప్పుడు మాత్రమే**
**-అధికారులు హడావిడి..**
**-వనపర్తి రిలయన్స్ స్మార్ట్ కు నోటీసులు ఇచ్చిన ఫుడ్ సేఫ్టీ, మున్సిపల్ అధికారులు.**
**-కస్టమర్ ఫిర్యాదు చేసినంతవరకు తనిఖీలు నిర్వహించని అధికారులు**

వనపర్తి ప్రతినిధి, మార్చి 21(ప్రజా జ్యోతి ):

వనపర్తి నియోజకవర్గాల్లో కొన్ని హెూటల్స్ కార్పొరేట్ మాల్స్ యజమానులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి.వనపర్తిలోని పలు హెూటల్స్,బేకరీస్,మాల్స్ రెస్టారెంట్లలో పరిశుభ్రత లోపించింది.ఫ్రిజు లోపెట్టి తినుబండారాలలో విష పురుగులు ప్రత్యక్షమైన దృశ్యాలు వెలుగు చూస్తున్నాయి.ఇదిలా ఉండగా వనపర్తి లో జిల్లా ఏర్పాటు అయిన తర్వాత వనపర్తికి కొత్త కొత్త కార్పొరేటర్ మాల్స్ వచ్చాయి. మాల్స్ లో హెూటల్స్ లో యజమానులు నిల్వ ఉంచిన పదార్థాలను విక్రయిస్తున్నారు. తనిఖీలు చేయాల్సిన అధికారుల జాడే కనిపించడం లేదు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు మాత్రమే అధికారులు ప్రత్యక్షమై ఫుడ్ శాంపిల్స్ ని సేకరించి హడావిడి చేసి నోటీసులు జారీ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మరుసటి రోజు వాటిని పట్టించుకోకపోవడం షరా మామూలు అయ్యింది.పలు ప్రాంతాల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు విస్తృత తనిఖీలు చేపడుతుంటే వనపర్తి జిల్లా, నియోజకవర్గాల్లో మాత్రం అధికారులు చలనం లేకుండా ఉన్నారని అపవాది మూట కట్టుకున్నారు.శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఒక కార్పొరేట్ రిలయన్స్ మాల్స్ లో ఫ్రిజ్లో నిల్వ ఉంచిన తినుబండారాలు ఫ్రూట్స్,కూరగాయలు,గుడ్లు, బ్రెడ్స్,పెరుగు,పాలు,స్నాక్స్, ఐటమ్స్ ఎక్స్పైరీ డేట్ అయిపోయి ఉన్నాయి.వినియోగదారుడు మాల్స్ వెళ్లి కొందామని ఫ్రిడ్జ్ ఓపెన్ చేసి చూస్తే అందులో దుర్వాసనతో ఉన్న బొద్దింకలు,పురుగులు ప్రత్యక్షమైనట్లు తెలిపారు.సిబ్బందిని అడిగితే ఇది మీకు ఎలాంటి సంబంధం లేదు.అంత పైనుంచి వస్తది వాళ్లే చూసుకుంటారు అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో అతను మున్సిపల్ కమిషనర్,ఫుడ్ ఇన్స్పెక్టర్,వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సమాచారం తెలిపారు.అధికారులు వచ్చి తనిఖీలు చేసి అక్కడ పురుగులు పడి దుర్వాసన ఫ్రిడ్జ్ ఐటమ్లను పారబోసి రిలయన్స్ స్మార్ట్ మాల్స్ పైన తగిన చర్యలు తీసుకుంటామని.. ఇంకా కొన్ని ఐటమ్స్ ని ల్యాబ్ కు పంపిస్తామన్నారు. రిపోర్టు వచ్చిన అనంతరం లైసెన్స్ క్యాన్సల్ చేసి మాల్ని సీజ్ చేస్తామని ఫుడ్ సేఫ్టీ అధికారిని నీలిమ విలేకరులకు తెలిపారు. అప్పటివరకు రిలయన్స్ స్మార్ట్ సెటర్లు మున్సిపల్ అధికారులతో మూసి వేయించి అక్కడినుండి వెళ్లిపోయారు. అక్కడే ఉన్న వినియోగదారులు అధికారులుకు పలు బేకరీలు హెూటల్స్ పైన ఫిర్యాదు చేశారు.దీంతో జనాలు రోగాల బారిన పడాల్సిందేనని పలువురు ఆరోపిస్తున్నారు.రెస్టారెంట్లలో కొన్ని రోజులుగా నిలువ ఉంచిన ఫుడ్ ను అందిస్తున్నారని ఆరోపణలు జోరందుకున్నాయి.ఇది ఇలా ఉండగా యాజమాన్యం మాత్రం ధనార్జన ధ్యేయంగా కార్పొరేట్ వ్యాపారం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయని కొనుగోలు చేసిన ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకున్న యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు.

**ఫుడ్ సేఫ్టీ అధికారుల జాడేది...**





వనపర్తి జిల్లా నియోజకవర్గంలో వందల సంఖ్యలో హెూటల్స్ బేకరీస్ రెస్టారెంట్లు ఉన్నాయని సమాచారం.



రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీ అధికారులు విస్తృత తనిఖీలు చేస్తుంటే,వనపర్తి జిల్లా నియోజకవర్గాల్లో అందుకు విభిన్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. తనిఖీలు చేపట్టాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారులు కార్యాలయానికి పరిమితం అవుతున్నారని ఆరోపణలు జోరందుకున్నాయి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు మాత్రమే అధికారులు ప్రత్యక్షమై నామమాత్రపు తనిఖీలు నిర్వహించి శాంపుల్స్ ను సేకరించి హడావిడి చేస్తున్నారనే అపవాది మూటగట్టుకున్నారు. మరుసటి రోజు అటువైపు కన్నెత్తి చూడకుండా ఉండడం షర మాములే అయిపోయింది. ఇదే అదను చూసుకుని కొన్ని హెూటల్స్ బేకరీలో మాల్స్ యజమానులు ధనార్జనే ధ్యేయంగా వ్యాపారం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుతున్నారు. ఈ తనిఖీల్లో మున్సిపల్ కమిషనర్. సానిటరీ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి. ఫుడ్ ఇన్స్పెక్టర్ నీలిమ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్థానిక మాజీ కౌన్సిలర్స్ సతీష్ యాదవ్. ప్రేమ్ నాథ్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణ ప్రక్రియలో వేగం పెంచాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి21:

నారాయణ పేట- కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియ మరింత వేగం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో కలెక్టర్ రెవెన్యూ, నీటి పారుదల శాఖ, మున్సిపల్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా ఉట్కూర్ మండలం లోని దంతెన్ పల్లి గ్రామం లో భూసేకరణ కు నోటిఫికేషన్ జారీ చేయాలని సూచించారు. అలాగే కోస్గి పట్టణంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులపై కలెక్టర్ చర్చించారు. 22 మంది వేసిన రిట్ పిటిషన్ల పై న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని కోర్టు ఆదేశాల మేరకు పిటిషనర్ల కు పరిష్కారం చూపాలని కలెక్టర్ తెలిపారు. నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణ పనులు, కోస్గి రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలం, ఆర్డీఓ రామచంద్ర నాయక్, ఆర్ అండ్ బీ డీఈ రాములు, కోస్గి తహసిల్దార్ బక్క శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ నాగ రాజు, తదితరులున్నారు. .



## రాజుల కాలం నాటి బావిని కాపాడాల ని కలెక్టర్ కి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

**-గద్వాల సంస్థానాదిశలకు చెందిన కొత్త భావి కబ్జాలకి గురు కాకుండా కాపాడాలి**
**-రాజుల కాలం నాటి చరిత్రఆత్మకమైన కొత్త బావి కట్టడాలను కబ్జా బకాసురుల నుండి రక్షించాలి**




గద్వాల (ప్రజాజ్యోతి) మార్చ్ 21:

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఎదురుగా రాజుల కాలం నాటి సంస్థానాదిశులకు చెందిన కొత్త బావి ని సంరక్షించాల్సిన బాధ్యత అందరిది అన్య క్రాంతంనికి గురైన ఇ బావిని తమ ఆధీనంలోకి తీసుకొని ప్రభుత్వ అనుమతి లేకుండా బావి చుట్టూ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించ తలపెట్టిన సందర్భంలో గతంలో మున్సిపల్ కమిషనర్ కి జనవరి మాసంలో కలెక్టర్ దృష్టికి తీసుకొని పోగా నేటి వరకు ఎటువంటి ప్రభుత్వ పరంగా కార్యాచరణ స్పందించకపోవడం వలన మాజీ మున్సిపాలిటీ చైర్మన్ జి వేణుగోపాల్ స్థానిక రాజకీయ నాయకుల అండతో బావిని మట్టితో కూల్చడానికి కార్యాచరణ రూపొందించడాని అక్రమ మట్టితో బావిని పూడ్చుచున్నాడు.ఇట్టి విషయం ద్వారా తెలియజేస్తూ సంస్థానా దిశల కాలంనాటి కట్టడాలను బావులను పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారన్నారు తక్షణమే రాజుల కాలం నాటి చరిత్రాత్మకమైన కట్టడాలను కబ్జాదారుల నుండి రక్షించాలని అన్నారు లేనిపక్షంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యం చేస్తూ పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ అక్రమ కట్టడాన్ని నిలిపివేసి చిట్టుముట్టు ఫెన్సింగ్ చేపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు మోహన్ రావు, వాకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శంకర ప్రభాకర్ పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శుభాన్,తెలంగాణ తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజ్,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పేరు సుభాన్. ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్, ఏఐఎస్ఎఫ్ ప్రవిన్ బిఆర్ఎస్ వాల్మీకి,కోళ్ల హుస్సేన్, సిపిఐ రంగన్న. తదితరులు పాల్గొన్నారు.

## తైబజార్ ఆదాయం రూ.60.71లక్షల

జగదేవపూర్:మార్చి21(ప్రజాజ్యోతి)

జగదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ సచివాలయం వద్ద తైబజార్ బహిరంగ వేలం పాటను శుక్రవారం నిర్వహించారు. ఈ వేలం పాటలో పశువుల సంతకు, కూరగాయల మార్కెట్ కు వేలం నిర్వహించగా పశువుల సంతను రూ.52.01లక్షకు రాజేశం, కూరగాయల మార్కెట్ ను జగదేవపూర్ కు చెందిన దాచారం కనకయ్య రూ.8.70లక్షలకు దక్కించుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రత్యేకాధికారిని, డీఎల్ పీఓ లత మాట్లాడుతూ.. గతేడాది తైబజార్ వేలం ద్వారా 9నెలలకు గాను 29 లక్షలు రాగా ఈ ఏడాది వేలం ద్వారా రూ. 60.71లక్షలు ఆదాయం వచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఖాజా మొహీనుద్దీన్, కార్యదర్శి రాంరెడ్డి, మరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్






(ప్రజా జ్యోతి) 21 మార్చి 2025

పేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ (గ్రౌండ్ ) ఉన్నత పాఠశాలలో గల పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేసి పదో తరగతి పరీక్ష సరళని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె తొలి రోజు  పరీక్షకు వచ్చిన విద్యార్థుల శాతం ఎంత అని పరీక్షా కేంద్రం సీ ఎస్ విశ్వనాథ్ ను అడిగగా వంద శాతం  నమోదు ఉందని ఆయన కలెక్టర్ కు తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

## ఎస్ ఎస్ సి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్

వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం ప్రజా జ్యోతి 21 మార్చి 2025



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి చిన్నంబావి మండలం లోని పెద్ద దగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి పరీక్ష సెంటర్లను వనపర్తి జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ మరియు చిన్నంబావి మండల తాసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్ పరీక్ష సెంటర్లను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఎంఈఓ గణేష్ కుమార్ పరీక్ష కేంద్రానికి సంబంధించిన పూర్తి వివరాలు జిల్లా రెవెన్యూ అధికారులకు కలెక్టర్ కు సమాచారం తెలియజేయడం జరిగింది .ఈ సెంటర్లో 194 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని అన్నారు పరీక్ష కేంద్రాల్లో చీఫ్ సూపర్డెంట్లు ఆనంద రెడ్డి .డిపార్ట్మెంట్ ఆఫీసర్ శ్రీనివాసులు. ఆధ్వర్యంలో ఎలాంటి మాస్ కాపీకి పాల్పడకుండా చెకింగ్ చేస్తూ విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని చెప్పారు .పరీక్ష కేంద్రాల్లో వైద్యశాఖ ఎమర్జెన్సీ కోసం హెల్త్ అసిస్టెంట్ మరియు ఏఎన్ఎంలు అందుబాటులో ఉంచి విద్యార్థులకు అవసరమైన ఓ . ఆర్.స్. ప్యాకెట్స మందులు అందుబాటులో ఉంచాలని పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించే విధంగా పూర్తి బందోబస్తు ఎస్సై  జగన్మోహన్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ అధికారులకు సూచనలు ఇస్తూ ఎలాంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని సూచనలు ఇవ్వడం జరిగింది.

# దగడపల్లి రైతులకు అన్యాయం ఈ ఈ కి వినతి పత్రం





వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం (ప్రజా జ్యోతి) 21 మార్చి 2025

చిన్నంబావి మండలంలోని బిజెపి డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా సాగునీరు పెద్ద దగడ చెరువు నిండి దగడపల్లి గ్రామ రైతుల పట్టా భూములు 132 ఎకరాలు నీటిలో మునిగి పోతున్నాయి  దాదాపుగా 25 సంవత్సరాల నీటి మునక ప్రతి సంవత్సరం దగడపల్లి రైతు నష్టపోతున్నాడు .ఒక ఎకరా దాదాపుగా 30 నుండి 40 వేల రూపాయల పంట నష్టపరిహారం ఇవ్వాలని దగడపల్లి రైతులు ఈరోజు పి. జె.పి ఎస్ ఈ పెబ్బేర్ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు డి ఈ. ఈ ఈ గార్లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు మరియు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు మాట్లాడుతూ దగడపల్లి గ్రామ రైతులు దాదాపుగా వందమంది పట్టా భూములు పెద్దదగడ చెరువులో మునిగిపోతున్నాయని ఈ చెరువు నుండి దగడపల్లి గ్రామ రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదు అన్నారు. గతంలో రైతులు తొలకరి వర్షాకాలంలో కొర్ర పంట మరియు వర్షపు నీటి మునక తేలిన తర్వాత రబ్బిసిజన్లో జొన్న పంటలు వేసుకొని సంవత్సరానికి రెండు పంటలు పండించేవారు జూరాల ప్రాజెక్టు ద్వారా వ్యవసాయ భూములకు సాగునీరు రావడం జరిగింది.  నాలుగు డిస్ట్రిబ్యూటర్ల చివరి కాలవలను పెద్దగడ చెరువులో వదలడం మరియు అదనపు సాగునీరు చెరువులోకి చేరడం మూలంగా గత 25 సంవత్సరాల నుండి 132 ఎకరాలు దాదాపుగా పది నెలల పాటు నీళ్లు ఉంటున్నాయని పట్టా దారుల భూములు నీటిలో మునిగి నష్టం వాటిల్లుతుందని పలు మార్లు రెవెన్యూ అధికారులకు జూరాల అధికారులకు మొరపెట్టుకొని మాకు నష్టపరిహారం ఇవ్వండి మహాప్రభో అన్ని వేడుకున్న నేటి వరకు నష్టపరిహారం ఇవ్వలేదు .ఇప్పటికైనా జిల్లా రెవెన్యూ యంత్రాంగం సంబంధిత పి .జె పీ.యంత్రాంగం తక్షణ స్పందించి ప్రతి ఎకరాకు 30 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని రైతులు రాజయ్య .లక్ష్మయ్య. కురుమయ్య .మురళీధర్. వెంకటస్వామి .బాలిశ్వరయ్య. తదితరులు మరియు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

# ట్రైనీ కలెక్టర్ కు ఘన సత్కారం





నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి21:

నారాయణపేట జిల్లా కు గతేడాది ఏప్రిల్ లో శిక్షణ కోసం వచ్చి  తిరిగి వెళ్తున్న  ట్రైనీ కలెక్టర్ గరిమా నరులకు శుక్రవారం సాయ%శీ%త్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు ఘనంగా వీడ్కోలు పలికి పూల మాల, పుష్ప గుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు.  జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు బేన్ షాలొమ్, సంచిత్ గ్యాంగ్వర్, ఆర్డీఓ రామచంద్ర నాయక్ తో పాటు పలువురు జిల్లా అధికారులు  ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల తో విధి నిర్వహణలో తమకున్న అనుభవాలను గుర్తు చేసుకున్నారు. శిక్షణాకాలంలో గరిమా నరుల చూపిన నిబద్ధత, చిత్తశుద్ధిని  అదనపు కలెక్టర్లు కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. ఐ ఏ ఎస్ లో ఆలిండియా స్థాయిలో 39 వ ర్యాంకు సాధించిన గరిమా నరుల  శిక్షణ కోసం నారాయణ పేట జిల్లాకు రావడం  గరిమా కు  లక్కీ అని వ్యాఖ్యానించారు. విభిన్న సంస్కృతి సంప్రదాయాలు, భాషలు కలిగిన  జిల్లానే  కాకుండా  సీఎం జిల్లాలో పని చేయడం గరిమా కు భవిష్యత్తులో ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. తాను వరంగల్, హన్మకొండ జిల్లాలో కలెక్టర్ గా ఉన్న సమయంలోనూ ఇద్దరు ఐ ఎ ఎస్ లు  శిక్షణ తీసుకున్నారని, నారాయణ పేట జిల్లాలో తన నేతృత్వంలో శిక్షణ పొందిన గరిమా మూడవ ఐఎ ఎస్ అధికారి అని కలెక్టర్ చెప్పారు. భవిష్యత్తులో గరిమా ఎక్కడ, ఏ స్థాయిలో ఉన్నా... నారాయణ పేటను మరవద్దని  కలెక్టర్ కోరారు. చివరగా ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల మాట్లాడుతూ..  ఒక సీనియర్ కలెక్టర్ నేతృత్వంలో పని చేయడం గర్వంగా ఉందన్నారు. శిక్షణ కాలంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనకు ఎన్నో విషయాల్లో సలహాలు, సూచనలు ఇచ్చి ప్రోత్సహించడం జీవితంలో మరిచి పోలేనని చెప్పారు. అదనపు కలెక్టర్లు కూడా తమ తమ శాఖల



పరిధిలోని వివిధ అంశాల గురించి తనకు క్లుప్తంగా వివరించి మద్దతుగా నిలిచారని ఆమె తెలిపారు. నిజ%శీ%గా  నారాయణ పేట జిల్లాలో శిక్షణ పొందటం అదృష్టంగా భావిస్తున్నానని ఆమె పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, ఆర్డీఓ, ఇతర అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ స్టాఫ్, పేషి స్టాఫ్ అందరికీ గరిమా నరుల ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో జయసుధ, జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి , డిప్యూటీ సీఈవో జ్యోతి, డిటీలు అఖిల ప్రసన్న, రాణీ దేవి, డిఆర్డిఓ మొగులప్ప, డిపిఓ కృష్ణ, సిపిఓ యోగానంద్, డి ఎ వో జాన్ సుధాకర్, పి ఆర్ ఈ ఈ హీర్యా నాయక్, డీ ఈ ఓ గోవిందరాజులు, మిషన్ భగీరథ ఈ ఈ రంగారావు, సాంఘిక సంక్షేమ అధికారి ఉమా పతి, తహాసిల్దార్లు, ఎంపీడీవోలు, కలెక్టరేట్ లోని అన్ని విభాగాల  అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భర్తను చంపిన భార్య

**-భార్య పై కేసు నమోదు.**

**నర్వ మార్చి 21 ( ప్రజా జ్యోతి )**

భూమి విక్రయించడం ద్వారా వచ్చిన డబ్బులు తనకు ఇవ్వలేదనే నెపంతో భార్య..... భర్తను మట్టు పెట్టింది. ఈ ఘటన నారాయణపేట జిల్లా నర్వ మండల పరిధిలోని లంకాల గ్రామంలో శుక్రవారం చోటు చేసుకున్నది. నర్వ ఎస్సై కురుమయ్య కథనం ప్రకారం మక్తల్ మండలం కర్నే గ్రామానికి చెందిన రంగమ్మకు నర్వ మండలం లంకాల గ్రామానికి చెందిన పాలెం అంజన్న తో 17 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక మగ,ఒక ఆడ ఇద్దరు పిల్లలు ఉన్నారు. పాలెం అంజన్న నారాయణపేట జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి డిగ్రీ కళాశాలలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ మధ్యకాలంలో కొంత భూమిలో కొంత భాగాన్ని ఇతరులపై పట్టా మార్పిడి చేయడం జరిగింది. ఇట్టి విషయంపై భార్య రంగమ్మ భర్తతో తరచూ గొడవ పడుతుండేది. మిగిలిన భూమిని తన పేరుపై పట్టా చేయాలని వేధిస్తుండేది. ఈ విషయంపై పలుమార్లు సర్ది చెప్పిన వినేది కాదు. మిగిలి భూమి తన పేరు మీద పట్టా చేయలేదని,అలాగే పాలివారికి పట్టా చేయగా వచ్చిన డబ్బులను తనకు ఇవ్వలేదని మనసు లో ఉంచుకొని ఉద్దేశ్య పూర్వకంగా ఒక పథకం ప్రకారం శుక్రవారం అందాజా ఉదయం 7:00 గంటలకు తన భర్త మెడకు నాడు బిగించి ఊపిరి ఆడకుండా చేసి చంపింది. లంకల గ్రామానికి చెందిన అయ్యప్ప అనే వ్యక్తి ఫోన్ ద్వారా సమాచారం మా తమ్ముడు చని పోయినడని చెప్పగా వెంటనే మేము లంకాల గ్రామానికి చేరుకొని చూడగా మా తమ్ముడి అంజన్న ఎడమకాలి మడమ వద్ద రక్తకాయం,అలాగే మెడ చుట్టూ తాడు బిగించి చంపినట్లు కందిన గాయాలు న్నాయి. భూమి తనపై పట్టా చేయలేదని, వచ్చిన డబ్బులను తనకు ఇవ్వలేదని మనసులో ఉంచుకొని ఉద్దేశ్య పూర్వకంగా ఒక పథకం ప్రకారం తన భర్త మెడకు తాడు బిగించి ఊపిరి ఆడకుండా చేసి చంపిందిదని మృతుడి అక్క పద్మమ్మ పిర్యాదు చేసింది. తమ్ముడిని చంపిన రంగమ్మ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పిర్యాదులో పేర్కొన్నది. మృతుడి అక్క పద్మమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనదని ఎస్సై కుర్మయ్య తెలిపారు.



# సిద్ధిపేట అభివృద్ధికి కాంగ్రెస్ కట్టబడివుంది

**-సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్**

**సిద్ధిపేట (ప్రజా జ్యోతి )**

ఎన్జీవో సంఘాలు ఇచ్చిన నిత్యవసర సరుకులు ఉన్న రంజాన్ తోఫాలను బిఆర్ఎస్ పార్టీ ఇచ్చినట్లుగా ఎన్ని కుట్రలు పన్నినా చివరికి ఆ ధర్మంపై కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ ముస్లింల అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన తన్జీమ్ బిఆర్ఎస్ నాయకుల కాళ్లు అడుగులు వత్తేలా వ్యవహరించడం మానుకోవాలని అన్నారు. ఇకనైనా తంజీమ్ కమిటీలో మార్పు రావాలని లేదంటే ముస్లిం ప్రజల ఆగ్రహానికి గురిగాక తప్పదు అని అన్నారు. రంజాన్ నెలలో నిరుపేద ముస్లింలకు సేవ సంస్థలు అందిస్తున్న రంజాన్ తోఫాల విషయంలో బిఆర్ఎస్ నాయకులు విభేదాలు సృష్టించే ప్రయత్నం చేశారని అన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా నిరుపేద ముస్లింలకు రంజాన్ గిఫ్టులు అందిస్తే మేము స్వాగతిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వల్లే ముస్లింల అభివృద్ధి జరుగుతోంది అని అన్నారు. మరింత అభివృద్ధి జరగాలంటే సేవా సంస్థలు ముందుకు రావాలి అని అన్నారు. సిద్ధిపేట అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కొండం సంపత్ రెడ్డి మచ్చ వేణుగోపాల్ రెడ్డి లాంటి నాయకులు సిద్ధిపేట లో భూములను కబ్జాలు చేశారని అన్నారు.




సిద్ధిపేట పట్టణంలోని 1340 సర్వే నంబర్ లో ప్రభుత్వ భూములను మీరు కబ్జా చేయలేదా అని అన్నారు. అధికారం ఉందని మీరు చేసిన కబ్జాలను త్వరలోనే బండారం బయట పెడతాను అని కబ్జాలపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. రంజాన్ తోఫాలను అందించేందుకు కృషి చేసిన సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జ్ పూజల హరికృష్ణకు ధన్యవాదాలు అని అన్నారు. సహకరించిన పోలీసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పేరుపేరునా కృతజ్ఞతలు అన్నారు. ఈ సహకారం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వహాబ్ యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్. ఎన్ ఎస్ యు ఐ డిస్టిక్ ప్రెసిడెంట్ అజ్మత్ ఎన్ఎస్ యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రషాద్. మైనార్టీ పట్టణ అధ్యక్షులు సలీం. అజ్మత్ అలీ జునేద్. పాల్గొన్నారు

# అధిక సాంద్రత పద్దతిలో ప్రత్తి సాగు పై అవగాహన సదస్సు

**-జిల్లా వ్యవసాయ అధికారి రాధిక**

**రాయపోల్ మార్చి 21 ప్రజా జ్యోతి**




రాయపోల్ మండల కేంద్రంలో రైతు వేదికలో అధిక సాంద్రత పత్తి సాగు పై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి రాధిక హాజరై మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతిలో చీడ పీడల యాజమాన్యం గురించి చేపట్ట వలసిన సస్యరక్షణ చర్యల గురించి రైతులకు తెలిపారు. అదేవిధంగా ఎరువుల యాజమాన్యం మరియు మొక్క ఎదుగుదల నియంత్రకాలైన మెపిక్వాటుక్లోరైడ్(చమత్కార్) దాని యొక్క ఉపయోగాలు మరియు రైతుల సందేహాలకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా . నల్కర్ ,కీటక శాస్త్ర నిపుణులు అయిన డా . రవి , అగ్రానమీ శాస్త్రవేత్త ప్రతాప్ రెడ్డి రైతులకు అధిక సాంద్రత ప్రత్తి సాగు పై అవగాహన కల్పించారు. ఈ ఈకార్యక్రమం లో గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్, మండల వ్యవసాయ అధికారి ఆర్. నరేష్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు రజిత , కవిత, ప్రవీణ, కె వి కె యంగ్ ప్రొఫెషినల్స్,రాశి విత్తన బృందం మరియు రైతులు పాల్గొన్నారు .గ్రామంలో రైతులు పాల్గొన్నారు.

## కుటుంబ వ్యవస్థను దేవునికి అనుకూలంగా కట్టుకోవాలి ఎఫ్.డి.ఎం. డిస్సై పుల్.ప్రసాద్



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చ్ 21:**

అలంపూర్ నియోజకవర్గం అలంపూర్ చౌరస్తాలో పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏ దానియేలు,యు,రవి అధ్యక్షతన కుటుంబ వ్యవస్థ గురించి సమావేశం జరిగినది ఈ సమావేశాని కి ముఖ్య అతిథులుగా కావలి ఇమ్మానుయేల్ మరియు ఏడిపిఏ అధ్యక్షులు ఎం జె.శాంసన్ హాజరైనా అనంతరం ఎఫ్.డి.ఎం అధినేత,ప్రసాద్ వారు మాట్లాడుతూ..కుటుంబ వ్యవస్థ దేవునికి అనుకూలముగా కట్టుకోవాలని సమాజంలో కుటుంబ వ్యవస్థ అనేది ఒక విలువైనది ప్రాముఖ్యమైనది ఉన్నతమైనది విలువలు కలిగినది అని పెద్దలు ప్రసాద్ తెలియపరచడం జరిగినది. అంతేకాక మొదట దేవునికి రెండవదిగా కుటుంబ వ్యవస్థ మూడవదిగా పరిచర్య అనగా శిష్యత్వము కలిగి క్రైస్తవులు సంఘ పరిచర్యలో భాగంగా దేవునికి సాక్షులుగా ఉండాలని వారు క్రైస్తవ సంఘ నాయకులకు పాస్టర్లకు బోధించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అలంపూర్ డివిజన్ల మండలాల నుంచి ఆయా సంఘ కాపరుల భార్యలు కలసి ఈ సమావేశానికి రావడం జరిగినది. ఈ కార్యక్రమమును నిర్వహించడానికి ఏడిపిఏ మరియు సి డబ్ల్యూ సి కే.జే డానియల్ మరియు కమిటీ వారు ఈ సమావేశం నిర్వహించడం జరిగినది.

## మొదటి రోజు నర్వ పదవ తరగతి పరీక్షలు ప్రశాంతం

**-మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు.**

**నర్వ మార్చి 21 ప్రజా జ్యోతి**

2024 - 2025 విద్యా సంవత్సరం 10వ తరగతి వార్షిక పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం నర్వ లో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థుల కోసం నర్వ మండల కేంద్రంలో రెండు,పెద్ద కడుమూర్ లో ఒకటి మొత్తం మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 174 మంది విద్యార్థులు, కేజీబివి లో 159,పెద్ద కడుమూర్ జిల్లా పరిషత్ పాఠశాల లో 111 మంది,మూడు పరీక్ష కేంద్రాలలో కలిపి 444 మంది విద్యార్థులు 10 పరీక్ష రాస్తున్నారు. పదోతరగతి పరీక్ష కేంద్రాల వద్ద నర్వ ఎస్సై కుర్మయ్య ఆధ్వర్యంలో, కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు . పరీక్ష కేంద్రాల వద్ద ఆకతాయిలు అలజడి చేయకుండా పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం, ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రాలు సమీపంలో 144 సెక్షన్ విదించడం జరిగిందని ఎస్సై పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని మండల విద్యాధికారి రామకృష్ణ తెలిపారు. వేసవి కాలం నందు వల్ల పరీక్షా కేంద్రాల వద్ద మంచినీటి సౌకర్యం తో పాటు,వైద్య సిబ్బందిని సైతం నియమించడం జరిగిందన్నారు. ఎవరైనా ఆకతాయిలు పరీక్ష కేంద్రాల వద్ద అలజడి చేస్తే,చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

# మొదటిరోజు ప్రశాంతంగా పదవ తరగతి పరీక్ష



రాయపోల్ మార్చి 21,(ప్రజా జ్యోతి)

రాయపోల్ మండలంలో శుక్రవారం ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయని మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. మండలంలోని 2పరీక్ష కేంద్రాల్లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగాయన్నారు. మొత్తం 411 మంది విద్యార్థులకు గాను 409 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని పేర్కొన్నారు. బేగంపేట్ పరీక్ష కేంద్రంలో ఒక విద్యార్థి పరీక్షకు గైరాజర్ అయ్యారు, రాయపోల్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రం లోని ఒక విద్యార్థి గైరాజర్ అయ్యారని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ రాయపోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ప్రభుదాస్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు, పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# గోటి తలంబ్రాలను పంపిణి చేసిన సిఐ సైదా

-రామకోటి రామరాజు ఆధ్యాత్మిక కృషి అమోఘం

-భద్రాచల తలంబ్రాల్లో పాల్గొనడం సంతోషదాయకం



రాయపోల్ మార్చి 21 ప్రజా జ్యోతి

శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ నిర్వహిస్తున్నటువంటి భద్రాచల సీతారాముల కల్యానానికి అందించే గోటి తలంబ్రాలు శుక్రవారం నాడు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు సిఐ సైదా గారికి అందజేయగా సిఐ చేతుల మీదుగా పోలీస్ డిపార్ట్మెంట్ వారికి అందజేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ రామకోటి రామరాజు ఆధ్యాత్మిక కృషి, పట్టుదల అమోఘం అన్నారు. గోటితో వడ్లను వలిచి అందించే అద్భుత కార్యక్రమానికి శ్రీకారం చుట్టి రామభక్తిని చాటుకున్న రామకోటి రామరాజు అభినందనీయం అన్నారు.

# అధిక సాంద్రత పద్దతిలో ప్రత్తి సాగు పై అవగాహన సదస్సు

-జిల్లా వ్యవసాయ అధికారి రాధిక

రాయపోల్ మార్చి 21 ప్రజా జ్యోతి

రాయపోల్ మండల కేంద్రంలో రైతు వేదికలో అధిక సాంద్రత పత్తి సాగు పై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి రాధిక హాజరై మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతిలో చీడ పీడల యాజమాన్యం గురించి చేపట్ట వలసిన సస్యరక్షణ చర్యల గురించి రైతులకు తెలిపారు. అదేవిధంగా ఎరువుల యాజమాన్యం మరియు మొక్క ఎదుగుదల నియంత్రకాలైన మెపిక్వాటుక్లోరైడ్(చమత్కార్) దాని యొక్క ఉపయోగాలు మరియు రైతుల సందేహాలకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా . నల్కర్ ,కీటక శాస్త్ర నిపుణులు అయిన డా . రవి , అగ్రానమీ శాస్త్రవేత్త ప్రతాప్ రెడ్డి రైతులకు అధిక సాంద్రత ప్రత్తి సాగు పై అవగాహన కల్పించారు. ఈ ఈకార్యక్రమం లో గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్, మండల వ్యవసాయ అధికారి ఆర్. నరేష్ మరియు వ్యవసాయ విస్తరణ



అధికారులు రజిత , కవిత, ప్రవీణ, కె వి కె యంగ్ ప్రొఫెషినల్స్,రాశి విత్తన బృందం మరియు రైతులు పాల్గొన్నారు . గ్రామంలో రైతులు పాల్గొన్నారు.

# మహిళలు చైతన్యం కావాలి

- అప్పుడే లైంగిక వేధింపులకు అడ్డుకట్ట
- ఎస్ఐ చంద్రమోహన్

జగదేవపూర్:మార్చి21(ప్రజాజ్యోతి)

సమాజంలో ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకురావడం ద్వారానే మనుషుల అక్రమ రవాణాను, మహిళల పట్ల లైంగిక వేధింపులను అడ్డుకోవచ్చని ఎస్సై చంద్రమోహన్, ఎంపీడీఓ రాంరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐకెపి భవనంలో ఆయా గ్రామాల మహిళా సంఘాల సభ్యులకు ఏర్పాటు చేసిన మానవ అక్రమ రవాణా, లైంగిక వేధింపుల ఒకరోజు శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రమోహన్, ఎంపీడీఓ రాంరెడ్డి మాట్లాడుతూ... తల్లిదండ్రులు తమ పిల్లల పెంపకం ప్రత్యేక చొరవ తీసుకోవాలని, వారి ప్రవర్తనలో ఎప్పటికప్పుడు మార్పులను గమనిస్తూ ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు చెప్పే మాయ మాటలు నమ్మి మోసపోవద్దని చెప్పారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు బానిసవ్వకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామంలో అక్షరాస్యత శాతాన్ని పెంచే విధంగా ప్రతి ఒక్కరు చదువుకునేలా



అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా అపరిచిత వ్యక్తులు తారాసపడిన, బాల్య వివాహాలు జరిపించిన తమ దృష్టికి తీసుకురావాలని వారి పట్ల చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో ఏపిఎం కిరణ్, మండల మహిళా సంఘం అధ్యక్షురాలు, ఆయా గ్రామాల మహిళా సంఘం సభ్యులు సిఏలు పాల్గొన్నారు.

# సర్ సివి రామన్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ అటవీ దినోత్సవ కార్యక్రమం



-సర్ సివి రామన్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ అటవీ దినోత్సవ కార్యక్రమం

హుస్నాబాద్, మార్చి 21 (ప్రజా జ్యోతి):

అంతర్జాతీయ అటవీ దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని సర్ సివి రామన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వృక్షా బంధన్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల మొక్కలను పాఠశాల ఆవరణలో నాటి, వాటికి రక్షబంధనాన్ని కట్టడం జరిగింది. “వృక్షో రక్షతి రక్షితః” అన్న సూక్తిని గ్రహించి మనము చెట్లను నాటి, రక్షించి పెంచినట్లయితే అవి మనల్ని పర్యావరణాన్ని



కాపాడుతాయని, అందరూ కూడా చెట్లను పెంచడమే కాక వాటిని సంరక్షించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాయిత నారాయణ రెడ్డి అన్నారు. విద్యార్థులు తమ పుట్టినరోజు సందర్భంగా ఒక చెట్టును నాటినట్లయితే అది ఎంతోమందికి నీడనిస్తుందని చెట్లను పెంచడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించిన వారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల పూల మొక్కలు, పండ్ల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ భూ వివాదంలో మంత్రి పై ఆరోపణలు తగవు

**-బురద జల్లె ప్రయత్నం మానుకోవాలని హితవు**

**-జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి**

హుస్నాబాద్, మార్చి 21 (ప్రజా జ్యోతి):

హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం స్థల వివాదం విషయంలో కొందరు వ్యక్తులు మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనవసర ఆరోపణలు చేస్తున్నారని జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. ఈ మేరకు హుస్నాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 265 సర్వే నెంబర్ లో నాలుగు ఎకరాల నాలుగు గుంటల భూమి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి సంబంధించిందని, 264 సర్వే నెంబర్ లో గల 4 ఎకరాల 8 గుంటల భూమి ప్రైవేట్ వ్యక్తులకు సంబంధించిందని ఆయన తెలిపారు. కాగితాల ప్రకారం ఎల్లమ్మ టెంపుల్ ఉన్న నాలుగు ఎకరాల నాలుగు గుంటల భూమి కంటే ఒక ఇంచు భూమి ఎక్కువగా ఉన్న సదరు వ్యక్తులు ఆ భూమిని తీసుకోవచ్చని పేర్కొన్నారు. సర్వే నెంబర్లు లేని రోజుల్లోనే 12వ శతాబ్దంలో రాణి రుద్రమదేవి హుస్నాబాద్ లో ఎల్లమ్మ టెంపుల్ నిర్మించారని వెల్లడించారు. భూమి వివాద విషయంలో కోర్టుకు వెళ్లిన వ్యక్తులు కోర్టు తీర్పు వచ్చేదాకా ఆగకుండా మీడియాలో అనవసర ఆరోపణలు చేయడం సరికాదన్నారు. 756 సంవత్సరాల చరిత్ర గల ఎల్లమ్మ దేవాలయానికి ఎవరు భూమి దానం చేయలేదని, భూ పహానిలో ముగ్గురి పేర్లు ఉండటంతో 2005 వ సంవత్సరంలో అప్పటి ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి ఆ ముగ్గురు వ్యక్తుల నుండి దాన పత్రాలు రాయించుకొని భూమిని పూర్తిగా దేవాలయం పేరు మీద చేయడం జరిగిందన్నారు. భూ వివాద విషయంలో స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ పై బురదల్లే



ప్రయత్నం చేయడం మానుకోవాలని సూచించారు. రికార్డుల ప్రకారం ఎల్లమ్మ గుడికి ఉండాల్సిన 4 ఎకరాల నాలుగు గంటల భూమి కంటే ఒక ఇంచు కూడా ఎక్కువ భూమి తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. అనంతరం జేఏసీ నాయకులు మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ సమస్య పరిష్కారం కోసం ప్రయత్నిస్తే మంత్రిపైనే ఆరోపణలు చేయడం దొర అహంకారానికి నిదర్శనం అన్నారు. నిజా నిజాలను నిగ్గు తేల్చాలంటే ప్రజల ముందుకు వచ్చి భూమి కొలతలు వేసి నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. తప్పుడు ఆరోపణలు చేయవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లమ్మ గుడి మాజీ చైర్మన్ పూదరి లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెరుమాండ్ల సర్వాగౌడ్, పూదరి శ్రీనివాస్ గౌడ్, పచ్చిమట్ల నరేష్ గౌడ్, బొమ్మగాని సది గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు చైతన్యం కావాలి

**- అప్పుడే లైంగిక వేధింపులకు అడ్డుకట్ట**

**- ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్**

రాయపోల్ మార్చి21(ప్రజాజ్యోతి)

సమాజంలో ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకురావడం ద్వారానే మనుషుల అక్రమ రవాణాను, మహిళల పట్ల లైంగిక వేధింపులను అడ్డుకోవచ్చని ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు.శుక్రవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఐకెపి భవనంలో ఆయా గ్రామాల మహిళా సంఘాల సభ్యులకు ఏర్పాటు చేసిన మానవ అక్రమ రవాణా, లైంగిక వేధింపుల ఒకరోజు శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్ మాట్లాడుతూతల్లిదండ్రులు తమ పిల్లల పెంపకం ప్రత్యేక చొరవ తీసుకోవాలని, వారి ప్రవర్తనలో ఎప్పటికప్పుడు మార్పులను గమనిస్తూ ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు చెప్పే మాయ మాటలు నమ్మి మోసపోవద్దని చెప్పారు. ముఖ్యంగా



యువత మత్తు పదార్థాలకు బానిసవ్వకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామంలో అక్షరాస్యత శాతాన్ని పెంచే విధంగా ప్రతి ఒక్కరు చదువుకునేలా అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా అపరిచిత వ్యక్తులు తారాసపడిన, బాల్య వివాహాలు జరిపించిన తమ దృష్టికి తీసుకురావాలని వారి పట్ల చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో ఏపిఎం కిరణ్, మండల మహిళా సంఘం అధ్యక్షురాలు, ఆయా గ్రామాల మహిళా సంఘం సభ్యులు సిఏలు పాల్గొన్నారు.

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్

జగదేవపూర్:మార్చి21(ప్రజాజ్యోతి)

జగదేవపూర్ మండలం లో మధనమ్మ దుర్గమ్మ దేవస్థాన పరిదిలో కారింగిల మహేందర్ రెడ్డి కుమారుడి ( మోక్షిత్ ) మొదటి పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ అంజిరెడ్డి మాట్లాడుతు చిన్న పిల్లలు మొక్కలు నాటడం చాలా ఆనందంగా ఉన్నారు. పిల్లల భవిష్యత్ కోసం ప్రతీ ఒక్కరు తమ ఇళ్లలో మొక్కలు నాటలని కోరారు. ఈ అవకాశం కల్పించిన మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ హరితసేన ఇంచార్జ్ అనిల్ మొగిలి, సిద్దిపేట హరితసేన జిల్లా ఇంచార్జ్ చెప్యాల రాజేశ్వర్ రావ్, బలిజపూర్ మాజీ ఎంపీటీసీ దుంబాల లింగారెడ్డి , వంగపల్లి లింగారెడ్డి, గ్రీన్ ఇండియా హరితసేన మైలారం గ్రామ కో ఆర్డినేటర్ బూరుగుపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపిన మంద నాగిరెడ్డి

మర్కూక్ మార్చి 21(ప్రజాజ్యోతి )

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఇప్పలగూడెం గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మంద నాగిరెడ్డి శుక్రవారం మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు, పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు పరీక్షల్లో జవాబులు క్లుప్తంగా రాయాలని, ప్రశ్నాపత్రంలో వచ్చిన ప్రశ్నలను క్షుణ్ణంగా చదివి సులువుగా ఉన్న వాటిని మొదటగా రాసి, సమయాన్ని అనుకూలంగా మలుచుకుని, ప్రశ్నలకు జవాబులు రాయాలని కోరారు, విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తేవాలని సూచించారు



# గజ్వేల్ పోరు బాట పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



మర్కూక్ మార్చి 21(ప్రజాజ్యోతి )

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన గజ్వేల్ పోరుబాట పాదయాత్ర సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం నుండి రాజ్ భవన్ వరకు నిర్వహిస్తున్న పాదయాత్ర శుక్రవారం రెండవ రోజుకు చేరుకుంది పాదయాత్రలో పాల్గొన్న మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం గౌడ్, పాములపర్తి తాజా మాజీ సర్పంచ్ తిరుమలరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి మాట్లాడుతూ గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలిచిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ప్రజలకు అందుబాటులో లేకపోవడం బాధాకరమని, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరుబాట పాదయాత్రలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొంటున్నారని ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఆటో సౌకర్యం కల్పించిన బి ఆర్ ఆర్ చైర్మన్

**- బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి**



కొమురవెల్లి,మార్చి 21,(ప్రజాజ్యోతి)

కొమరవెల్లి మండలంలోని గురువన్నపేట గ్రామానికి చెందిన 29 విద్యార్థిని విద్యార్థులకు గ్రామం నుండి సరైన బస్సు సౌకర్యం లేనందున విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తన దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ వారికి రెండు ఆటోల ద్వారా పరీక్ష కేంద్రాల వద్దకు రవాణా సౌకర్యం కల్పించిన చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి బి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న మీకు మా గురువన్నపేట గ్రామ ప్రజల తరపున మీకు హృదయపూర్వక ధన్యవాదాలు అని విద్యార్థులు తెలిపారు

# అంగన్వాడి కేంద్రాలలో నూతన బోధనా పద్ధతులు అవలంబించాల్సిన అవసరం ఉంది



జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు





**-కలెక్టరేట్లో ఐసిడిఎస్, అజీమ్ ప్రేమ్ జి ఫౌండేషన్ల ఆధ్వర్యంలో 9 వ పూర్వ బాల్య సంరక్షణ, విద్య విద్యపై జిల్లా స్థాయి సదస్సు**

**-అంగన్వాడి టీచర్లు అవలంబిస్తున్న నూతన బోధనా పద్ధతుల పై చర్చ**

**లిసదస్సుకు హాజరైన జిల్లాలోని ఐదు ఐసిడిఎస్ ప్రాజెక్టుల టీచర్లు**

**సంగారెడ్డి , మార్చ్ 21, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అంగన్వాడీ కేంద్రాలలో నూతన బోధనా పద్ధతులను అవలంబిస్తూ పూర్వ బాల్యదశ విద్యార్థులకు సులువుగా వివిధ అంశాలలో పరిజ్ఞానం కలిగించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన తొమ్మిదవ పూర్వ బాల్య సంరక్షణ మరియు విద్య వార్షిక సదస్సు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి హాజరైనారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఐదు ఐసిడిఎస్ ప్రాజెక్టుల నుంచి సుమారు 350 మంది అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో అంగన్వాడీ టీచర్లు అవలంబిస్తున్న ఉత్తమ పద్ధతుల పరిశీలనను వాటి ఆధారాలు అనుభవాలను ఇతరులతో పంచుకోవడానికి, ఆయా విషయాలపై చర్చించడానికి అంగన్వాడీ టీచర్లు అందరికీ అవకాశం కల్పించాలని ఉద్దేశంతో, గత తొమ్మిది సంవత్సరాలుగా ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సదస్సులో చర్చించిన విషయాలు నూతన పాఠ్యప్రణాళిక అమలు చేయడంలో అంగన్వాడి టీచర్లు పాటిస్తున్న ఉత్తమమైన పద్ధతులు వాటి వలన పిల్లల అభివృద్ధిలో కలిగిన మార్పులు ఆధారంగా నూతన సిలబస్ ను, ప్రీస్కూల్ కార్యక్రమాల నిర్వహణలో అంగన్వాడీ టీచర్లు గమనించిన మార్పుల ను ఈ సదస్సులో చర్చించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పిల్లలలో జిజ్ఞాసను, సాంస్కృతిక అభివృద్ధిని పెంపొందించడానికి అంగన్వాడి టీచర్లు కల్పించిన అవకాశాలు వాటి ఫలితాలపై ఈ సదస్సులో చర్చించారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల మధ్య సమన్వయం కొరకు పాటించిన ఉత్తమ పద్ధతులు దాని ఫలితంగా పూర్వ ప్రాథమిక విద్య నిర్వహణలో, వచ్చిన మార్పులు, ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని అధిగమించడానికి అవలంబించిన పద్ధతులు అంగన్వాడీ టీచర్లు కేంద్రంలో లేనప్పుడు హెల్పర్లు పిల్లలతో కృత్యాలను నిర్వహిస్తున్న విధానం పై చర్చించారు . ఈ సందర్భంగా ఐదు ఐసిడిఎస్ ప్రాజెక్టు నుండి టీచర్లు రాసిన వ్యాసాలు నుండి ఎనిమిది టీచర్లు తమ వ్యాస రూప ప్రతిపాదనల పేపర్ ప్రజెంటేషన్ చేశారు. 18 మంది టీచర్లు పోస్టర్ ప్రజెంటేషన్ చేశారు .నలుగురు టీచర్లు చర్చా కార్యక్రమం ద్వారా తాము అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతులను ఇతర టీచర్లతో పంచుకున్నారు. ఈ సదస్సు ద్వారా అంగన్వాడీ టీచర్లకు నూతన పాఠ్యప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయడంలో మెరుపులు విద్యార్థుల అభివృద్ధికి కల్పించాల్సిన అవకాశాలు మరియు హెల్పర్ల తో ఏ విధంగా సమన్వయం చేసుకోవాలి అనే విషయాలపై మంచి అవగాహన ఏర్పడింది. వీటితోపాటు ఐదు ప్రాజెక్ట్స్ నుండి టీచర్లు తయారు చేసిన మరియు అంగన్వాడీలో పిల్లలు ఉపయోగిస్తున్న మెటీరియల్సు కూడా ప్రదర్శించారు. సదస్సును ఉద్దేశించి రాష్ట్ర ఉమెన్ డెవలప్మెంట్ చైల్డ్ వెల్ఫేర్ సెక్రెటరీ అనిత రామచంద్రన్ ఆన్లైన్ ద్వారా వర్చువల్ పద్ధతిలో తమ సందేశాన్ని వినిపించారు.

ఈ కార్యక్రమములో ఉమెన్ డెవలప్మెంట్ చైల్డ్ వెల్ఫేర్ ఆర్జేడి శ్రీమతి మోతి, జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీమతి లలిత కుమారి, జిల్లాలోని సి డి పి ఓ లు, సూపర్ వైజర్స్, ఐదు ఐసిడిస్ ప్రాజెక్ట్స్ నుండి దాదాపు 350 మంది అంగన్వాడి టీచర్లు, అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ సభ్యులు , సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటమి గెలుపులకు ఆటలే మూలం,,,

**ప్రతినిత్యం ఆటలు ఆడటం వల్ల ఆరోగ్యం మనో ఉల్లాసం,,**

**రామాయంపేట మార్చి 21** రామాయపేట సీఐ రాజా వెంకట గౌడ్, ఎన్ వై కే ఆధ్వర్యంలో ముగిసిన మై భారత్ యువవోచ్చవ్ యువకేల్ కార్యక్రమం,, ఫుట్బాల్ జాతీయ క్రీడాకారునికి రాష్ట్ర స్థాయి క్రీడాకారునికి సన్మానం,,, క్రీడాకారులకు వివిధ పోటీలలో బహుమతులు పీడ సర్వీసుల శాఖ ధృవపత్రాలు అందజేత,,, గత మూడు రోజులుగా రామాయంపేట హై స్కూల్ మైదానంలో ఎన్వైకే సిద్దిపేట వారి ఆధ్వర్యంలో స్థానిక యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ నిర్వహించిన వాలీబాల్ కబడ్డీ ఫుట్బాల్ సెటిల్ బ్యాట్మెంటన్ పోటీలో విజేతలకు బహుమతి ప్రధానం కేంద్ర క్రీడలు యువజనసర్వీ స్ల శాఖ ధ్రువపత్రాలు బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రామాయంపేట సిఐ రాజా వెంకట గౌడ్ పాల్గొని విద్యార్థులకు క్రీడాకారులకు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటములను తట్టుకునే శక్తిని ఆటలే నిర్వహిస్తాయన్నారు క్రీడాకారులు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటూ ఉల్లాసంగా ఉండడానికి ఆటలు ఎంతో ఉపయోగపడతాయన్నారు అందుకోసం విద్యార్థులు యువకులు అన్ని వయసుల వారు ప్రతిరోజు క్రీడలు ఆడాలని ఆయన కోరారు జీవితంలో ధైర్యంగా వెళ్లడానికి మానసిక స్థిరత్వానికి ఆటలు ఎంతో ఉపయోగపడతాయన్నారు ఆటలు ఆడి మధ్యలో కొనసాగించలేకపోవడం ఆగిపోవడం మంచిది కాదన్నారు ఒకసారి విజయం లభించుకున్న మరొకసారి తమ సొంతమవుతుందని ఆయన అన్నారు జీవిత పాఠాలు నేర్చుకోవడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని మైదానంలో ప్రతిరోజు తమకు వచ్చిన ఆటలు కొనసాగించాలని పిలుపునిచ్చారుయువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ కోఆర్డినేటర్ సత్యనారాయణ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చిన తర్వాత







యువతను సన్మార్గంలో పెట్టి యువ నాయకునిగా యువకుల్లో స్ఫూర్తిని చైతన్యాన్ని ఏర్పరచడానికి అప్పటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ ఒక సంఘటనను ఏర్పాటు చేశారన్నారు అదే నెహ్రూ యువత కేంద్రం పేరుమీద ఇప్పటివరకు 60 సంవత్సరాల నుండి యువజనులకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వారిని గ్రామాల్లో చైతన్యం గా ఉండి గ్రామాభివృద్ధి సామాజికపరంగా ముందుకు వెళ్లడానికి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు అందుకే అనేక అవగాహన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ అండ్ యూత్ 40 సంవత్సరాలుగా ఎన్ వై కే భాగస్వామ్యంగా పనిచేస్తుందన్నారు ఇప్పుడు కూడా క్రీడలను నిర్వహించడం పూర్తి కలిగించే అనేక కార్యక్రమాలను సామాజిక కార్యక్రమాలు చేపట్టి జిల్లా స్థాయిలో అనేక యువజన సంఘాలకు ప్రోత్సాహంగా కొత్త విభజన సంఘాలను కూడా నిర్మించడానికి తోడ్పడిందన్నారు రామాయంపేట యువజ్యోతి ఫుట్బాల్ అకాడమీ నుండి శిక్షణ పొందిన బుల్లెట్ శరత్ చంద్ర 3 జాతీయ ఫుట్బాల్ పోటీల్లో పాల్గొనడం అతనికి మరియు బాలుర పాఠశాల నుండి





యువ జ్యోతి శిక్షణలో భాను మనోహర్ అండర్ ప్రోటీన్ రాష్ట్రస్థాయి పోటీలు పాల్గొన్న వారికి సిఐ చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం కూడా నిర్వహించారుఈ కార్యక్రమంలో వాలీబాల్ విజేతలు వెంకట్రావుపల్లి రెండో స్థానంలో మడూర్ బాలికల కబడ్డీ మంజీరా విద్యాలయం ఫుట్బాల్లో యువ జ్యోతి స్పోర్ట్స్ క్లబ్ బాలుర కబడ్డీలో సుతార్ పల్లి గెలుపొందాయి సెటిల్ బ్యాట్మెంటన్ బాలికలు బాలురు పెద్ద ఎత్తున పాల్గొని బహుమతులు పొందారు